


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 70 | మంగళవారం 10 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## బిచ్యానాయక్ తండాలో నిధుల గోల్ మాల్.

తప్పుడు లెక్కలు సమర్పించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి.
సర్పంచ్ తో అసభ్యకరంగా మాట్లాడుతూ అవమానించడం అమానుషం.
పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సర్పంచ్ ఫిర్యాదు.

2లో



**కేసముద్రం, మార్చి 09(నంది పత్రిక):** ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో బిచ్చానాయక్ తండ గ్రామ

## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్



మంత్రి నారా లోకేశ్ ఘనస్వాగతం పలికిన స్థానికులు, టీడీపీ శ్రేణులు
భారీ ర్యాలీ మధ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన విద్యా, ఐటీ శాఖల మంత్రి
ఎన్టీఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు
కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు

2లో

# యుద్ధం ఎఫెక్ట్



## గ్యాస్ సిలిండర్ బుకింగ్ వ్యవధిపై కేంద్రం కీలక నిర్ణయం

ఇరాన్, అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో చమురు, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ ను నివారించడానికి, సిలిండర్లను న్యాయబద్ధంగా అందించడానికి భారత ప్రభుత్వం ఎల్పీజీ బుకింగ్ వ్యవధిని 21 రోజుల నుండి 25 రోజులకు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నది. పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో సిలిండర్ల

2లో

సిలిండర్ల కొరత భయంతో ముందస్తుగా బుక్ చేసుకుంటున్న వినియోగదారులు
సగటున 55 రోజులకు బుక్ చేసుకునే వాళ్లు ప్రస్తుతం 15 రోజులకే బుకింగ్
ఇటీవల బుకింగ్‌కు 21 రోజుల వ్యవధిని తీసుకువచ్చిన కేంద్రం
సిలిండర్ బుకింగ్ గడువును తాజాగా 25 రోజులకు పెంచిన కేంద్రం

# భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, కొచ్చి ఓడరేవులో తమ యుద్ధనౌకకు ఆశ్రయం కల్పించినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. సోమవారం నాడు రాజ్యసభలో పశ్చిమాసియా పరిస్థితులపై ఆయన కీలక ప్రకటన చేశారు. శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా' యుద్ధనౌక అమెరికా జలాంతర్గామి దాడికి గురై మునిగిపోయిన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న మరో ఇరాన్ యుద్ధనౌక 'ఐఆర్ఐఎస్ లావన్' భారత్ సాయం కోరింది. అందుకు భారత్ వెంటనే స్పందించి, కొచ్చి పోర్టులో డాక్ చేసేందుకు అంగీకరించింది. దీనిపై స్పందించిన జైశంకర్.. "ఫిబ్రవరి 20న ఇరాన్ మూడు నౌకల కోసం అనుమతి కోరగా, మార్చి 1న కేంద్రం ఆమోదం

ఇరాన్ యుద్ధనౌకకు కొచ్చిలో ఆశ్రయం కల్పించడంపై భారత్‌కు టెహ్రాన్ కృతజ్ఞతలు
రాజ్యసభలో పశ్చిమాసియా పరిణామాలపై కీలక ప్రకటన చేసిన జైశంకర్
సాంకేతిక సమస్యల కారణంగా మానవతా దృక్పథంతోనే అనుమతి ఇచ్చామన్న మంత్రి
శాంతియుత వాతావరణం, ఇంధన భద్రత, భారతీయుల రక్షణే తమ ప్రాధాన్యమని స్పష్టీకరణ
సభలో విపక్షాల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడిన జేపీ నడ్డా

2లో



## గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం: సీఎం

నంద్యాల జిల్లా కొత్త బురుజులో రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాల పంపిణీ
ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో గత ప్రభుత్వం భూములు లాక్కునే ప్రయత్నం చేసిందన్న సీఎం
రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీతో కొత్త పాస్‌పుస్తకాలు
కేంద్ర సాయంతో రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని వెల్లడి
గత ప్రభుత్వంలా విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారం మోపబోమని స్పష్టీకరణ

2లో

# అవి ప్రభుత్వ హత్యలే

రాజమండ్రి కల్తీ పాల ఘటనలో 11 మంది మృతి
ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యమే కారణమని షర్మిల తీవ్ర ఆరోపణ
11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండానే వ్యాపారం జరిగిందని విమర్శ
మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్
బాధితులను పరామర్శించని జగన్‌పై కూడా విమర్శలు

2లో



రాజమండ్రిలో కల్తీ పాలు తాగి 11 మంది మరణించడంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రంగా స్పందించారు. ఈ మరణాలను ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించిన ఆమె, రాష్ట్ర ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం, ఆహార భద్రతా వైఫల్యమే ఈ ఘోరానికి కారణమని ఆరోపించారు. నేడు రాజమండ్రిలోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఇది ప్రమాదం కాదని, అధికారుల ఉదాసీనత వల్లే జరిగిందని అన్నారు. వరలక్ష్మి అనే పాల వ్యాపారి దాదాపు 11 ఏళ్లుగా ఎలాంటి లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నా, ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు

# సొంత చెల్లెల్లకు న్యాయం చేయలేని వ్యక్తి

## ఆడవాళ్ల గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉంది

## జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి సవిత



సొంత తల్లి, చెల్లికి, చిన్నాన్న కుమార్తెకు న్యాయం చేయని వ్యక్తి వైఎస్ జగన్ అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అభివర్ణించారు. ఇంట్లో వారిని బజారు పాలు చేశారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మంత్రి సవిత మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మహిళల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిండు అసెంబ్లీలో తల్లి లాంటి నారా భువనేశ్వరిని అవమానించారంటూ మండిపడ్డారు. తాడేపల్లి, పులివెందులలో మహిళలపై జరిగిన అత్యాచారాలు, దారుణాలు అంతా చూశారన్నారు. మహిళా ద్రోహి సీఎం చంద్రబాబు అంటూ జగన్ మాట్లాడడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే మహిళలపై కూడా కేసులు పెట్టారంటూ సీఎంగా జగన్ వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి సవిత తూర్పారబట్టారు.

2లో

## వెలుగుమట్ల బాధితులతో

# కవిత ధర్నా

ఖమ్మం జడ్పీ కూడలిలో ఆందోళన
ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
కవితను అరెస్ట్ చేసిన పోలీసులు

2లో



ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. ప్రభుత్వం తరఫున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు.

## అత్యున్నతంగా యంగ్ ఇండియా

# స్పోర్ట్స్ యూనివర్సిటీ

ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు
ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ
క్రీడాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో



అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి.

## సొంత చెల్లెళ్ళకు న్యాయం చేయలేని వ్యక్తి

హిందువులు, మహిళలు, బీసీల అభివృద్ధి అంటే సరిపోదంటూ జగన్‌కు చురకలంటించారు. మీ హయాంలో జరిగిన అరాచకాలపై నివేదిక తయారు చేసి గవర్నర్‌కు ఇప్పటికే అందజేశామన్నారు. యలసీమ సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని కుండ బద్దలు కొట్టారు. వారు రాయలసీమ ద్రోహులున్నారు. ఏ రోజు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైసీపీ నాయకులు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అయితే ప్రజలు, మహిళలు చాలా క్లారిటీగా ఉన్నారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది పూలే ఆ తర్వాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మంత్రి సబితా తెలిపారు. ప్పుడు ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు మాత్రమే మహిళా సాధికారత కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. మహిళలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత కల్పించింది సీఎం చంద్రబాబేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.

## వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా

బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

## నకిలీ ఆహార పదార్థాల ముఠా పట్టివేత

### కల్తీ నూనెలు, గోధుమపిండి స్వాధీనం

హైదరాబాద్ గచ్చిబౌలిలో పోలీసులు కల్తీ మాఫియా గుట్టురట్టు చేశారు. 5 వేల లీటర్ల కల్తీ వంటనూనె, 5 టన్నుల కల్తీ గోధుమ పిండి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.21 లక్షల విలువ చేసే నకిలీ పదార్థాలను సీజ్ చేశారు. గచ్చిబౌలిలోని ఓ గోదాములో కల్తీ ఆహార పదార్థాలు ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. నిత్యావసరాలు కల్తీ చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ నూనెలు, గోధుమ పిండి తయారీ ముఠాను గుర్తించి దాడి చేశారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్న ముఠాను మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు నిర్వహించిన దాడుల్లో తండ్రీ, కొడుకులను అరెస్టు చేశారు. వట్టినగులపల్లి ఇందిరమ్మ కాలనీలోని శ్రీ జస్నాత్ ట్రేడర్స్ దుకాణంపై ఎస్వోటీ పోలీసులు సోమవారం దాడి చేశారు. గడువు ముగిసిన వివిధ కంపెనీల వంట నూనెలను సేకరించి, సోయాబీన్ నూనెతో కలిపి కల్తీ వంట నూనెను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలా తయారైన నూనెను వివిధ ప్రసిద్ధ బ్రాండ్ల పేర్లతో ప్యాక్ చేసి మార్కెట్‌లో అమ్ముతున్నట్లు దాడుల్లో బయటపడింది. అదే విధంగా గడువు తీరిన గోధుమ పిండిని వివిధ ప్రాంతాల నుంచి సేకరించి... 'జస్నాత్ గోల్డ్ చక్కి అట్టా' పేరుతో తిరిగి ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రైడ్‌లో సుమారు 10 లక్షల రూపాయల విలువైన 5,026 లీటర్ల కల్తీ వంట నూనె, 3 లక్షల రూపాయల విలువైన 5,192 కిలోల గోధుమ పిండిని స్వాధీనం చేసుకున్నారు. పెయిటింగ్ మెషిన్, ఆయిల్ ఫిల్టర్ మెషిన్, గోధుమ ఫిల్టర్ మెషిన్‌తో పాటు ఇతర సామాగ్రిని కూడా సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న మొత్తం వస్తువుల విలువ సుమారు 21 లక్షల రూపాయలుగా అంచనా వేశారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన భన్వర్ రామ్ జాట్ (46), అతని కుమారుడు అశోక్ కుమార్‌లను అరెస్టు చేశారు. నిందితులను గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఫైర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్

### సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభం

తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ శాఖ యువతను అత్యవసర సేవలు చేరుకునే ముందు ప్రథమ స్పందనకారులుగా తయారు చేయడానికి 'సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ శిక్షణ కార్యక్రమం 09నుండి 15-2026 వరకు మొత్తం ఏడు రోజుల పాటు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని సోమవారం నాడు హైదరాబాద్‌లోని పీజీ కాలేజ్, సైఫాబాద్‌లో ÷ర్ సర్వీసెస్ డైరెక్టర్ జి.వి. నారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం అన్ని శాఖలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, ముఖ్యంగా ఎయిర్ రైడ్స్, కెమికల్ దాడులు, న్యూక్లియర్ ప్రమాదాలు మరియు ఇతర విపత్తుల సమయంలో శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రభుత్వ శాఖలకు సహకరించగలరని చెప్పారు. ఈ శిక్షణలో వాలంటీర్లకు రక్షణ చర్యలు, అగ్ని మాపక చర్యలు, ఫస్ట్ ఎయిడ్ చికిత్స, గుంపు నియంత్రణ మరియు సహాయక సామగ్రి పంపిణీ వంటి అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో వాలంటీర్లు పోలీస్, ÷ర్ సర్వీసెస్, ఎన్‌డీఆర్ఎఫ్ మరియు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేస్తారు. అలాగే ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. శిక్షణ పొందిన వాలంటీర్లతో బలమైన కమ్యూనిటీ ఏర్పడడం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ఓ ఎమ్‌జడ్-1 బి. సుధాకర్ రావు, ప్రిన్సిపల్ డి. కరుణ సాగర్, వైస్ ప్రిన్సిపల్ ఈ. రామా మరియు ÷ర్ శాఖకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిచ్యానాయక్ తండాలో నిధుల గోల్ మాల్.

సర్పంచిగా ఎన్నికైన వాంకుడోత్ రవినాయక్ ను గ్రామ పంచాయతీ కార్యదర్శి అవమానిస్తూ, నిధుల విషయంలో ఏక సందర్భంగా మాట్లాడుతూ అవమానించిన విషయాన్ని ఎంపీడీవో క్రాంతి కు సోమవారం బిచ్చా నాయక్ తండ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ పవార్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతి కు వార్డు మెంబర్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ బిచ్చ నాయక్ తండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇస్సంపల్లి నాగార్జున గత మూడు నెలలుగా గ్రామంలో నూతనంగా చేసిన అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈకు జీపీ తీర్మానం ఇవ్వడంలేదని, గత రెండేళ్లపాటు ప్రత్యేకాధికారుల పాలన సమయంలో సుమారు రూ.8లక్షల 70 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు తప్పుడు లెక్కలను చూపి, ప్రస్తుతం జీపీలో ఉన్న నిధులను కాజేయాలని చూస్తున్నాడని, ఇందుకోసం నిధులు డ్రా చేసుకునేందుకు సర్పంచ్ గా సంతకం కావాలని అడగగా నేను ఈ లెక్కల వివరాలు చెప్పాలని కోరడంతో వాటి వివరాలు తెలుపడంలేదు. గ్రామంలో వసూలు చేసిన ఇంటి పన్నులను తన సొంతానికి వాడుకొని జీపీ ఖాతాలో జమ చేయలేదు. అంతేకాకుండా గ్రామ ప్రథమ పౌరుడినైన నన్ను సర్పంచ్ అని చూడకుండా నాతో అమర్యాదగా మాట్లాడాడు. దీనికి సంబంధించిన వాయిస్ రికార్డు కూడా తమ మొబైల్లో రికార్డు అయింది. దీన్ని ఎంపీడీఓకు వాట్సాప్ ద్వారా పంపినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సమాచారం పంచాయతీ కార్యదర్శి ఇవ్వకుండా జీపీ మల్టిపర్పస్ వర్కర్ తో సమాచారాన్ని తనకు అందించి అవమానించారని, ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని ఫోన్ చేసి అడడగా 'నా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటా, నీకు చెప్పాల్సిన అవసరం లేదు, నువ్వు ఎవడివి నాకు చెప్పడానికి, పై అధికారులకు ఫిర్యాదు చేసుకుంటే చేసుకో, నీకు భయపడాల్సిన అవసరం లేదు' అంటూ దురుసుగా మాట్లాడారని, కావున గ్రామంలో ప్రత్యేకాధికారి పాలనలో ఇట్టి పంచాయతీ కార్యదర్శి చేపట్టిన పనులపై ఆడిటింగ్ నిర్వహించాలని, అలాగే దురుసు ప్రవర్తన కలిగిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను వేడుకున్నారు.

## అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ



కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను ఆదేశించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రోల్ మోడల్ గా నిలవాలి. మంత్రి పొన్నం ప్రభాకర్.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజల పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నవాబుపేట గ్రామం రోల్ మోడల్ గా నిలవాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామంలో సమస్యల పరిష్కారానికి గ్రామస్తులంతా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసే కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామస్తులంతా ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని పేర్కొన్నారు. పాఠశాలలో హాజరు శాతం పెంచాలని పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. గ్రామస్తులు అనవసరంగా డబ్బులు ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి 20 లక్షలు మంజూరు చేశామని పేర్కొన్నారు. నవాబుపేట గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా పాటుపడతామనీ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో గ్రామస్తులంతా పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని కోరారు. తద్వారా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రైతులందరూ తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ సంబంధిత అధికారులు పశువులన్నింటికీ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయాలనీ, రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని స్పెషల్ డ్రైవ్ తీసుకొని విజయవంతంగా పూర్తి చేయాలనీ, తద్వారా పశువుల్లో వచ్చే వ్యాధుల నియంత్రణకు పాటుపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం నవాబ్ పేట గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చేపట్టిన రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా పశు వైద్య ఉపకేంద్రం నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, డిపిఓ జగదీశ్వర్, డిఆర్డి ఓ శ్రీధర్, ఆర్డిఓ మహేశ్వర్ హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి స్థానిక తహసిల్దారు రమేష్, గ్రామ సర్పంచ్ గూళ్ల రజిత రాజు, పలువురు అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



## ప్రాంక్ పేరిట విద్యార్థుల నిర్వాకం... ప్రాణాలు కోల్పోయిన ఉపాధ్యాయుడు

అమెరికాలోని జార్జియా రాష్ట్రంలో అత్యంత హృదయ విదారకమైన ఘటన చోటుచేసుకుంది. విద్యార్థులు సరదా కోసం చేసిన ఒక చిన్న ప్రాంక్ ఏకంగా వారికి విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుడి ప్రాణాలనే బలితీసుకుంది. గెయిన్స్‌విల్‌లోని నార్త్ హాల్ హైస్కూల్‌లో గణితం బోధిస్తున్న 40 ఏళ్ల జేసన్ హ్యూస్ ఈ ఘటనలో కారు కింద పడి దుర్మరణం పాలయ్యారు. మార్చి 5న రాత్రి కొందరు విద్యార్థులు జేసన్ హ్యూస్ ఇంటి వద్దకు వెళ్లి ఆయన ప్రాంగణంలోని చెట్లకు టాయిలెట్ పేపర్ చుట్టి తుంటరితనంతో ప్రాంక్ చేశారు.

## రేవేంద్రపాడులో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి లోకేశ్

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం రేవేంద్రపాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు లాంఛనంగా ఆవిష్కరించారు. ఇవాళ రేవేంద్రపాడు చేరుకున్న మంత్రి లోకేశ్ కు స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మధ్య ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ జరిగింది. విగ్రహావిష్కరణ తరువాత అక్కడ ఉన్న ఎన్టీఆర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు లోకేశ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమానికి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో ఆయన కాసేపు ముచ్చటించి, వారితో కలిసి ఫోటోలు దిగారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాసరనేని జశ్వంత్, దుగ్గిరాల మండల టీడీపీ అధ్యక్షురాలు కేశినేని శ్రీఅనిత తదితరులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు, స్థానికులు తరలిరావడంతో రేవేంద్రపాడులో కోలాహలం నెలకొంది.

## గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్దుతున్నాం: సీఎం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నంద్యాల జిల్లా కొత్త బురుజు గ్రామంలో రైతులకు కొత్త పట్టాదార్ పాస్‌పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందని స్పష్టం చేశారు. గత పాలకులు రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించారని, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ పేరుతో రైతులు, పేదల భూములను లాక్కునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపులు, అక్రమ ఆక్రమణల కోసమే గత ప్రభుత్వం 1.95 కోట్ల ఎకరాలను సెక్షన్ 22ఏ కింద నిషేధిత జాబితాలో పెట్టిందని సీఎం మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే ఆ చట్టాన్ని రద్దు చేసి, రికార్డుల్లోని తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. గత పాలకులు పాస్ పుస్తకాలపై, సర్వే రాళ్లపై తమ ఫోటోలు వేసుకుని రూ.750 కోట్లు వృథా చేశారన్నారు. రైతుల సమక్షంలోనే కొలతలు వేసి, వారి ఆమోదంతోనే ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా కొత్త పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. క్యూఆర్ కోడ్, బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగిస్తున్నామని, దీనివల్ల రికార్డులను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని, అధికారులు తప్పు చేసినా ఇట్టే తెలిసిపోతుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని సీఎం పునరుద్ఘాటించారు. ఇందుకోసం పూర్వోదయ పథకం కింద కేంద్రం రూ.30 వేల కోట్లు ఇస్తుందని తెలిపారు. కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. గత ప్రభుత్వం ఎనిమిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం మోపిందని, కూటమి ప్రభుత్వం ఛార్జీలు పెంచబోదని హామీ ఇచ్చారు. అలాగే, తిరుపతి లడ్డూ వ్యవహారంపై ప్రతిపక్షం తప్పుడు ప్రచారం చేస్తోందని, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసే ఎలాంటి చర్యలనూ సహించేది లేదని చంద్రబాబు హెచ్చరించారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...

తెలిపింది. దీంతో మార్చి 4న కొచ్చికి చేరుకున్న ఆ నౌక సిబ్బందికి ప్రస్తుతం భారత నౌకాదళ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నాం. మానవతా దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే" అని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 20, మార్చి 5 తేదీల్లో ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చీతో తాను మాట్లాడినట్లు ఆయన సభకు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత్ మూడు విధానాలకు కట్టుబడి ఉందన్నారు. చర్చల ద్వారా శాంతిని నెలకొల్పడం, ఆ ప్రాంతంలో ఉన్న భారతీయుల భద్రత, అలాగే దేశ ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. మరోవైపు, జైశంకర్ ప్రకటన సమయంలో విపక్షాలు వ్యవహరించిన తీరుపై సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విపక్షాలకు జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయాలు, సభలో గందరగోళం సృష్టించడం మీదే ఆసక్తి ఎక్కువని విమర్శించారు. గతంలో వక్ఫ్ బిల్లు, బడ్జెట్ సమావేశాలు, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా విపక్షాలు ఇలాగే సభ నుంచి వాకౌట్ చేశాయని ఆయన గుర్తుచేశారు. ఆత్మనిర్భర్ భారత్ పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని నడ్డా ధ్వజమెత్తారు.

## యుద్ధం ఎఫెక్ట్..

కొరత ఏర్పడుతుందనే భయంతో చాలామంది ముందస్తుగా బుకింగ్ చేసుకుంటున్నారు.

గతంలో సగటున 55 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకునే వాళ్లు ప్రస్తుతం 15 రోజులకే బుక్ చేస్తున్నారు. ఈ విషయం ప్రభుత్వం దృష్టికి రావడంతో ప్రభుత్వం బుకింగ్‌కు 21 రోజుల వ్యవధిని తీసుకువచ్చారు. తాజాగా దీనిని 25 రోజులకు పెంచారు. కమర్షియల్ వినియోగదారుల కంటే గృహ వినియోగదారులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని గ్యాస్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం సూచించింది. వంట గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం రూ.60 పెంచుతూ ఇటీవల నిర్ణయం తీసుకున్నది. వాణిజ్య సిలిండర్‌పై రూ.114.5 పెంచింది. కాగా, ఎల్పీజీ విక్రయానికి అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే వంటి దేశాలు ముందుకు వచ్చినట్లు కేంద్రం తెలిపింది. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగినప్పటికీ ఇప్పటికిప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం లేదని, దేశంలో ప్రస్తుతం సరిపడా ఇంధనం నిల్వలు ఉన్నాయని తెలిపింది.

## అవి ప్రభుత్వ హత్యలే

తీసుకోకపోవడం దారుణమని విమర్శించారు. అధికారులకు తెలియకుండా ఇన్నేళ్లుగా అక్రమ వ్యాపారం ఎలా సాధ్యమైందని ఆమె ప్రశ్నించారు. ఇథిలీన్ గ్లైకాల్ కలిపిన పాలు తాగడం వల్లే పలువురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని, కొందరు వెంటిలేటర్‌పై ప్రాణాలతో పోరాడుతున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పాలు, నెయ్యి, మద్యం, తాగునీరు సహా అన్ని నిత్యావసరాలు కల్తీమయం అవుతున్నా, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రాజమండ్రి వంటి నగరానికి ఒక్కరే ఫుడ్ సేఫ్టీ అధికారి ఉండటం, ఆయన కూడా స్థానికంగా అందుబాటులో లేకపోవడం సిబ్బంది కొరతకు నిదర్శనమన్నారు. ఈ ఘటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నైతిక, పరిపాలనా బాధ్యత వహించాలని షర్మిల డిమాండ్ చేశారు. ఫుడ్ సేఫ్టీ విభాగంలో వెంటనే భారీగా నియామకాలు చేపట్టి, కఠిన తనిఖీలు నిర్వహించాలన్నారు. మృతుల కుటుంబాలకు ప్రకటించిన రూ. 10 లక్షల పరిహారాన్ని రూ. 25 లక్షలకు పెంచాలని కోరారు. బాధితులను మాజీ ముఖ్యమంత్రి జగన్ ఇప్పటివరకు పరామర్శించకపోవడం సరికాదని అన్నారు. సామాన్య ప్రజల పట్ల ఆయన వైఖరి ఏంటో దీని ద్వారా తెలుస్తోందని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఆహార భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయకపోతే ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.

## ఈశాన్య రాష్ట్రాల ప్రజలకు ఢిల్లీ సేఫ్ కాదు: బీజేపీ ఎంపీ సంచలన వ్యాఖ్యలు

అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన బీజేపీ ఎంపీ తపిర్ గావో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని ఈశాన్య రాష్ట్రాల ప్రజల భద్రతపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తమ ప్రజలకు ఢిల్లీ సురక్షితం కాదని ఆయన అన్నారు. దేశ రాజధానిలో జాతి వివక్ష, దాడుల సంఘటనలు ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ అంశాన్ని పార్లమెంటులో లేవనెత్తుతానని అన్నారు. ఈశాన్య ప్రాంతానికి చెందిన ప్రజల రక్షణకు బలమైన చట్టపరమైన చట్రాలు అవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు బీజేపీ ప్రభుత్వం ఉన్న దేశ రాజధానిలో ఈశాన్య ప్రజలపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజలపై జాతి వివక్షత చూపడంతోపాటు దాడులు జరుగుతున్నాయని అన్నారు. ఢిల్లీలోనే కాదు, దేశవ్యాప్తంగా ఉన్న అన్ని మెట్రోపాలిటన్ నగరాల్లో కూడా ఈశాన్య ప్రాంతాల ప్రజలు జాతి వివక్ష, దాడులు, హత్యలను ఎదుర్కొంటున్నారని వాపోయారు. కేంద్ర హోంమంత్రిని కలిసి అట్రాసిటీ లాంటి చట్టాన్ని తీసుకురావాలని కోరతామని తపిర్ గావో అన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు.





## కమిషనర్ ఎన్. మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 9 నంది పత్రిక** నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 12 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు, ఆంజనేయిలు కమిషనర్ ను కోరారు. స్థానిక నాల్గవ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, బలిజ వీధిలో ప్రమాధకరంగా ఉన్న చెట్టును తొలగించాలని, సింగాల గుంటలోని అమ్మవారి ఆలయం వద్ద గుంతలు పూడ్చాలని, మరుగుదొడ్ల నీరు రోడ్డు పైకి రాకుండా చూడాలని, సుందరయ్య నగర్ నందు యూడీస్ సరిగా లేనందున త్రాగునీరు కలుషితం అవుతోంది పరిష్కరించాలని, బీమాస్ హోటల్ వద్ద చెత్త కుప్పల వలన మురుగునీరు రోడ్లపైకి వస్తోంది పరిష్కరించాలని, అనంత వీధిలో అనుమతులు లేని నిర్మాణాలు ఆపాలని, యమహా షోరూం వద్ద చెత్త కుప్పలు తొలగించాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని, శ్రీనివాసం వద్ద తొలగించిన తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థలం చూపాలని, పెద్ద కాపు లేఔట్ కు వెళ్లేలా గరుడ వారధి వద్ద మార్గం ఏర్పాటు చేయాలని, మునిసిపల్ పార్కు వెనుక భాగంలో ఆక్రమణలు తొలగించాలని, పెళ్లి కోసం వేసిన పందిరి వ్యర్థాలు తొలగించాలని, చేపల మార్కెట్ వద్ద యూడీస్ మరమ్మతులు చేయాలని కోరారు.ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీరు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.





# శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన






**నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . (నంది పత్రిక ):**నంద్యాలలోని శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో బిల్డింగ్ ఎస్డిజి అప్పస్ విత్ ఏఐ అనే అంశంపై ఒక వారపు సర్టిఫికేషన్ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మార్చి 9 నుండి మార్చి 13, 2026 వరకు కళాశాల సెమినార్ హాల్లో నిర్వహించబడుతోంది.ఈ కార్యక్రమాన్ని కళాశాల డిపార్ట్మెంట్ అఫ్ బేసిక్ సైన్సెస్ ఆధ్వర్యంలో బ్రెయిన్ ఓ విజన్ సొల్యూషన్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ సహకారంతో మరియు స్టూడెంట్ బ్రాంచ్ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను ఉపయోగించి సుస్థైనబులే డెవలప్మెంట్ గోల్స్ కు అనుగుణంగా అప్లికేషన్లు రూపొందించడం ద్వారా సమాజ అభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు.రిసోర్స్ పర్సన్ వై. ప్రణిత్ బాబు యాప్లను నిర్మించడం' అనే అంశంపై అంతర్దృష్టితో కూడిన ప్రసంగం చేశారు. సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ కు మద్దతు ఇచ్చే అప్లికేషన్లను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సును ఎలా ఉపయోగించవచ్చో ఆయన వివరించారు. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడంలో ఏ ఐ యొక్క ఆచరణాత్మక ఉపయోగాన్ని అర్థం చేసుకోవడానికి ఆయన సెషన్ విద్యార్థులకు సహాయపడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శేషయ్య మరియు డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, ఈ శిక్షణ ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించుకొని ప్రాక్టికల్ ప్రాజెక్టను అభివృద్ధి చేసే నైపుణ్యాన్ని సాధిస్తారని చెప్పారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ రమాదేవి, శైలజ అధ్యాపకులు రాజా, స్వాతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బకాయిలు చెల్లించకపోతే ఆస్తుల జప్తు తప్పదు





## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్

## మొండి బకాయిదారులపై ఉదాసీనత వద్దు

**కర్నూలు నంది పత్రిక.....** నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న మొండి బకాయిదారుల ఆస్తులను జప్తు చేసేందుకు అవసరమైన ప్రక్రియను వెంటనే చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ, ఇంజినీరింగ్, నోడల్ అధికారులు, అడ్మిన్, అమినిటీస్ కార్యదర్శులతో ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బకాయిల వసూళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని, మొండి బకాయిదారులకు నెలాఖరు వరకు అవకాశం ఇవ్వాల్సిన అవసరం లేదని సూచించారు. మొండి బకాయిదారులపై ఉదాసీనత చూపకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. బకాయిలు చెల్లించని వారి ఆస్తుల జప్తునకు సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేయాలని, న్యాయస్థానాల ద్వారా కేసులు వేయటం, రెవెన్యూ రికవరీ చట్టం కింద రెవెన్యూ శాఖకు లేఖలు రాయడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని ఆదేశించారు. తాగునీటి కొళాయి చార్జీలను సైతం త్వరితగతిన వసూలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ఆర్వోలు జునైద్, స్వర్ణలత, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానంలో ఆలయ సందర్శన



**శ్రీశైలం మార్చి 09(నంది పత్రిక)** శృంగేరి శారదాపీఠం ఉత్తరాధికారి జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి ఆలయానికి విచ్చేసి శ్రీ స్వామిఅమ్మవార్లను సేవించారు. ఈ ఉదయం ఆలయం వద్దకు చేరుకున్న పీఠాధిపతి వారికి సంప్రదాయాన్ని అనుసరించి రాజగోపురం వద్ద కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టిబొట్ల భరద్వాజశర్మ, అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ విభాగం అధికారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతంపలికారు. అనంతరం వారు శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకుని పూజాదికాలను నిర్వహించారు. తరువాత అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీ మహాస్వామి వారి గౌరవార్థం వేదగోష్ఠి నిర్వహించబడింది.తరువాత గురువందన కార్యక్రమం జరిపించబడింది. అనంతరం మహాస్వామివారు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా వారు సనాతన ధర్మం యొక్క విశిష్టత, శ్రీశైలక్షేత్ర మహిమా విశేషాలు, శివానందలహరి సౌందర్యలహరి స్తోత్రాల విశేషాలను వివరించారు. చివరగా మహాస్వామివారు భక్తులందరికీ ఆశీర్వచనాలను అందజేశారు.



# శనగ రైతులను ఆదుకోండి

### కలెక్టర్ కు బిజ్జం వినతి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 9:** రాష్ట్రంలో శనగ రైతులను ఆదుకోవాలని బిజెపి కిషన్ మోర్చా నంద్యాల జిల్లా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ శంకర్ నాయక్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని బిజ్జం పేర్కొన్నారు. రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా రైతులు పండించిన శరణ్య పంటకు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతులు తమ పంటలను అమ్ముకోలేక శీతల గిడ్డంగులలో అద్దెకు నిల్వ ఉంచుకున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల క్వింటాళ్ల శనగలు శీతల గిడ్డంగులలో ఉన్నట్లుగా తెలుస్తూ ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన పంటలను మార్క్ఫెడ్ వారు కనీస మద్దతు ధర అయిన 5,875 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని అయితే ఇది ప్రస్తుత సంవత్సరం పంటకే పరిమితమైందని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా గిడ్డంగులలో నిల్వ ఉన్న శనగలకు కూడా వెయ్యి రూపాయల నష్టపరిహారంతో కలిపి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి శనగ రైతులను ఆదుకోవాల్సిన అత్యవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. గిడ్డంగులలో నిలువ ఉన్న తెల్ల శనిగలకు కూడా కనీసం 7,500 రూపాయల ధరకు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొనకపోతే శనగ రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడతాయని తద్వారా భవిష్యత్తులో రైతులు శనిగ పట్టే సాగు చేయడానికి వెనుకడుగు వేసే పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి జిల్లాలో గిడ్డం గులలో నిలువ ఉన్న పాత శనగలను కొనుగోలు చేసే విధంగా తగిన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని బిజెపి కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బిజ్జం వెంకటసుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రిని కలిసిన గౌరు దంపతులు

**కర్నూలు నంది పత్రిక......** నేడు డోన్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా విచ్చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని గౌరు చరిత వెంకటరెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.



# మైక్రోసాప్ట్ పవర్ బిఐ డట అనలిస్ట్ అసోసియేట్ పై రాష్ట్ర స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం






**నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . (నంది పత్రిక ):** శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల లోని కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగం, అంతర్గత నాణ్యత హామీ సెల్ మరియు అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మైక్రోసాఫ్ట్ పవర్ బిఐ డాట అనలిస్ట్ అసోసియేట్" అనే అంశంపై రాష్ట్ర స్థాయి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ 09 మార్చి 2026 నుండి 13 మార్చి 2026 వరకు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా అధ్యాపకులకు డేటా విశ్లేషణ, డేటా విజువలైజేషన్, మరియు రిపోర్ట్ తయారీ నైపుణ్యాలను మైక్రోసాఫ్ట్ పవర్ ద్వారా అభివృద్ధి చేయడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

ఈ కార్యక్రమంలో మొత్తం 30 మంది అధ్యాపకులు పాల్గొంటున్నారు. అందులో శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 15 మంది అధ్యాపకులు మరియు రాష్ట్రం లోనిఇతర కళాశాలల నుండి 15 మంది అధ్యాపకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సభను ఆహ్వానిస్తూ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం మరియు ప్రణాళికను వివరించారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగాధిపతి కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రస్తుత కాలంలో డేటా అనలిటిక్స్ మరియు పవర్ వంటి టూల్స్ అధ్యాపకులు మరియు పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడతాయని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ డేటా ఆధారిత సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించి, ఈ శిక్షణ కార్యక్రమాన్ని అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఐదు రోజుల కార్యక్రమంలో అకాడమీ నిపుణులు మైక్రోసాఫ్ట్ పవర్ కు సంబంధించిన డేటా ట్రాన్స్‌ఫార్మేషన్, డేటా విజువలైజేషన్, డ్యాష్‌బోర్డ్ తయారీ, మరియు రిపోర్ట్ జనరేషన్ వంటి అంశాలపై వ్యాఖ్యానాలు మరియు ప్రాక్టికల్ శిక్షణ అందించనున్నారు.

ఈ కార్యక్రమం కంప్యూటర్ సైన్స్ & ఇంజినీరింగ్ (డేటా సైన్స్) విభాగం, విభాగాధిపతి డాక్టర్ రమాదేవి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకటేష్ నాయక్ మరియు అధ్యాపకుల సమన్వయంతో విజయవంతంగా ప్రారంభమైంది. కళాశాల యొక్క ఇతర విభాగాల అధ్యాపకులు కూడా కార్యక్రమానికి హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపాల్, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన విభాగాధిపతి, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, అధ్యాపకులు మరియు అకాడమీ వారికి అభినందనలు తెలిపారు.

# విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే సాంకేతిక పరిజ్ఞానం,కమ్యూనికేషన్స్ నైపుణ్యాలు అవసరం.





**నంద్యాల సిటీ బ్యూరో మార్చి 9 ( నంది పత్రిక ).** ప్రస్తుత కాలంలో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలు కావాలంటే సాంకేతిక పరిజ్ఞానం,కమ్యూనికేషన్స్ నైపుణ్యాలు,జీవన నైపుణ్యాలు అవసరమని శ్రీ రామకృష్ణా విద్యాసంస్థల చైర్మెన్ డాక్టర్ జి.రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు.బిలిశ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), నంద్యాలలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఐ .బి.ఎం.కనెక్ట్ విత్ వర్క్ పోగ్రామ్ సహకారంతో నిర్వహిస్తున్న ట్రైనింగ్,ప్లేస్మెంట్ పోగ్రామ్ ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమం 09-03-2026 నుండి 14-03-2026 వరకు 6 రోజుల పాటు కళాశాలలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ఛైర్మన్ లిడా. జి. రామకృష్ణ రెడ్డి పాల్గొని శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేటి కాలంలో విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు జీవన నైపుణ్యాలు చాలా అవసరమని తెలిపారు. ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ పరిచయం,కస్టమర్ సర్వీస్ రిప్రిజెంటివ్ స్కిల్స్,ఎంప్లయబిలిటీ స్కిల్స్ ,లైఫ్ స్కిల్స్ వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. అలాగే శిక్షణ అనంతరం విద్యార్థులకు ఉచిత ఉద్యోగ అవకాశాల కోసం ప్లేస్మెంట్ సపోర్ట్ కూడా అందించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లికె.బి.వి. సుబ్బయ్య , డీన్ ఆఫ్ అకాడెమిక్స్ లిఏ.ఎస్. ప్రగతి రెడ్డి , కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి లిడా. యు.వి.ఎస్. కుమార్ ట్రైనింగ్ & ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కె. సంపత్ కుమార్ పాల్గొన్నారు. ప్రారంభోత్సవంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని లికె. దశరథ్ , ఐ. అన్సారి , టి. పవన్ కుమార్ , ఎన్. భారత కుమార్ ట్రైనర్లుగా నిర్వహిస్తున్నారు. కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిక్షణను ఆసక్తిగా స్వీకరిస్తున్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం ...



**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 65 ఫిర్యాదులు.**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 65 ఫిర్యాదులు వచ్చాయి.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...**

1) బెంగుళూరులోని డెలాయిట్ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి పామిడికి చెందిన చింతల సోమశేఖర్ రూ. 1 లక్ష తీసుకొని మోసం చేశాడని ఆదోని పట్టణంకు చెందిన నరేంద్ర కుమార్ ఫిర్యాదు చేశారు. 2) మేమిద్దరం 10 ఏళ్ళుగా దూరంగా ఉన్నాము. నా పేరు మీద గూడూరులో ఉన్న ఒక ప్రవేట్ స్కూల్ ను నా భర్త రమేష్ ఆక్రమించుకోవాలని నా యొక్క సంతకాలను ఫోర్జరీ చేశారని, నా పిల్లలను పట్టించుకోకుండా ఆస్తి, చౌక్ బౌన్స్ కేసులతో వేధింపులకు గురి చేస్తున్నారని కర్నూలు కు చెందిన రాధిక ఫిర్యాదు చేశారు. 3) నా కళ్ళు సరిగా కనబడవు . బ్యాక్ లాగ్ పోస్టుల క్రింద కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం వచ్చింది . అక్కడ సూపర్ వైజర్ గా పని చేస్తున్న రఘు బాబు ఆఫీసు ఫైల్స్ లో సంతకాలు చేయాలని చెప్పి , నా కళ్ళు సరిగా కనపడని కారణంగా నన్ను నమ్మించి శ్రీరామ్ ఫైనాన్స్ లోన్ పేపర్ల మీద ష్యూరిటి సంతకాలు చేయించుకున్నారు. రూ. 7 లక్షల లోన్ కట్టక పోవడంతో ఫైనాన్స్ ఆఫీసు నుండి నోటిసులు వస్తున్నాయని ఈ సమస్యకు కారణం అయిన సూపర్ వైజర్ రఘుబాబు, లలితమ్మ, కిరణ్ అనే వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన పబ్బతి నారాయణ ఫిర్యాదు చేశారు. 4) పలు పాఠశాలలు, కళాశాలలో విద్యాంజలి పథకం క్రింద ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి హైదరబాద్ కు చెందిన సుజాత ఠాకుర్ రూ. 40 లక్షల వరకు డబ్బులు తీసుకొని మోసం చేసిందని కర్నూలు. బి.క్యాంపుకు చెందిన అహ్మమ్మద్ ఉన్నీషా ఫిర్యాదు చేశారు. 5) కర్నూలు రాం ప్రియనగర్ లో ఉన్న నా ప్లాట్ ను ఆక్రమించుకున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, బుధవార పేటకు చెందిన శ్రీకాంత్ ఫిర్యాదు చేశారు. 6) నా ఆరోగ్య పరిస్థితి సరిగా లేదని, నా పెద్ద కుమారుడు సరిగా పట్టించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సి. బెళగల్ మండలం, కంపాడు గ్రామానికి చెందిన యశోదమ్మ ఫిర్యాదు చేశారు.

7) నా భర్త గుండెపోటుతో చనిపోయినాడు. నా భర్త పేరు మీద వచ్చిన ఇన్సూరెన్స్ ( జీవిత భీమా) డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలంకు చెందిన సుగుణమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐ శివ శంకర్ పాల్గొన్నారు.



# ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి

### జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



**కర్నూలు, నంది పత్రిక.....** ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును సమయానుకూలంగా పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించాల్సి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఇంకా కొన్ని అర్జీలు ఇంకా ఓపెన్ చేయలేదన్నారు.. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా, పారదర్శకంగా ఉండాలని పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు.. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) వ్యాక్సిన్ పై విద్యార్తినిలకు అవగాహనా కార్యక్రమం



**కర్నూలు నంది పత్రిక...** నగరంలోని ముజఫర్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆదిత్య విద్యా నిలయం పాఠశాలలో డిప్యూటి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ పద్మావతి హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) వ్యాక్సిన్ పై విద్యార్తినిలకు అవగాహనా కల్పించినారు. గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను నిరోధించడానికి వ్యాక్సిన్ ఉపయోగపడుతుంది,ఈ క్యాన్సర్ ముఖ్యంగా హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి)వల్ల వస్తుంది,ముఖ్యంగా ఈ వ్యాక్సిన్ 14 -15 సంవత్సరముల మధ్య నున్న బాలికలకు ఇవ్వటం వల్ల గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను 90 శాతం రాకుండా నియంత్రిస్తుంది, స్త్రీలలో వచ్చే గర్భ సాంచి ముఖద్వార క్యాన్సర్ కు కారణము హ్యూమన్ ప్యాపిలోమా వైరస్ ,స్త్రీలలలో వ్యక్తిగత శుభ్రత లోపించిన ,విశృంఖల లైంగిక సంబంధాలున్న ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదము ఉందని తెలిపారు,ఆడపిల్లల వివాహ వయస్సు 18 ఏళ్ళ వయస్సు మగ పిల్లలకు 21 సంవత్సరములు నిండిఉండాలని,చిన్న వయస్సులోనే వివాహాలు జరిపితే మానసిక ఎదుగుదల ఉండదన్నారు,ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయని,చిన్న వయస్సులో గర్భధారణ వలన తల్లి బిడ్డలా ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్దన్నారు .ఈ కార్యక్రమములో సచివాలయ ఆరోగ్య కార్యకర్త మహాలక్ష్మి , ప్రిన్సిపాల్ వాసుదేవయ్య మరియు ప్రోజేక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి సార్

**కల్లూరు నంది పత్రిక....** మాకు న్యాయం చేయాలని నా కళ్ళు సరిగా కనబడవు . బ్యాక్ లాగ్ పోస్టుల క్రింద కల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉద్యోగం వచ్చింది . అక్కడ సూపర్ వైజర్ గా పని చేస్తున్న రఘు బాబు ఆఫీసు ఫైల్స్ లో సంతకాలు చేయాలని చెప్పి , నా కళ్ళు సరిగా కనపడని కారణంగా నన్ను నమ్మించి శ్రీరామ్ ఫైనాన్స్ లోన్ పేపర్ల మీద ష్యూరిటి సంతకాలు చేయించుకున్నారు. రూ. 7 లక్షల లోన్ కట్టక పోవడంతో ఫైనాన్స్ ఆఫీసు నుండి నోటిసులు వస్తున్నాయని ఈ సమస్యకు కారణం అయిన సూపర్ వైజర్ రఘుబాబు, లలితమ్మ, కిరణ్ అనే వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామానికి చెందిన పబ్బతి నారాయణ ఫిర్యాదు చేశారు.

# అర్జీలు రీఓపెన్ కానివ్వొద్దు

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక....** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే అర్జీలు రీఓపెన్ కానియోద్దని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన పిజిఆర్‌యస్‌కు 9 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు. మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, ఎంఈ మనోహర్ రెడ్డి, ఇంచార్జీ సిటీ ప్లానర్ వై.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ యూనివర్సిటీ నిధులను కొల్లగొడుతున్న అవినీతి రిజిస్ట్రార్ ను తొలగించాలి.



**ఖాళీ అవుతున్న వర్సిటీ ఖజానాను కాపాడుకునేందుకు బిక్షాటన.**
**రిజిస్ట్రార్ ను తొలగించే వరకు పోరాటాలు కొనసాగిస్తాం.**
**ఏఐఎస్ఎఫ్,ఏఐఎస్ఎ,పిడిఎస్ యు, ఆర్ పిఎస్ఎఫ్ నాయకుల డిమాండ్.**

కర్నూలు నంది పత్రిక.....రాయలసీమ యూనివర్సిటీ ఖజానాను కొల్లగొడుతున్న రిజిస్ట్రార్ ను తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ,ఆర్పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు లు డిమాండ్ చేశారు. సోమవారం యూనివర్సిటీలో మా వర్సిటీ అకౌంట్ లలో ఉన్న ఖజానాను కాపాడాలంటూ, ఖజానాకు కన్నం వేసిన రిజిస్ట్రార్ ను తొలగించాలని వినూత్నంగా బిక్షాటన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్సిటీ నిత్య దోపిడీకి నిలయంగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిపాలనా పేరుతో వర్సిటీకి వచ్చిన అధికారులందరూ పెద్ద ఎత్తున దోపిడీకి తెరలేపి, వర్సిటీ నిధులన్నీ దండుకొని వెళ్నారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రార్ యూనివర్సిటీ అభివృద్ధి కొరకు ప్రభుత్వాలు కేటాయించిన నిధుల్లోని పూర్తిగా సొంత ఖాతాల్లోకి మళ్లించుకుని విద్యార్థులను, ప్రభుత్వాలను, యూనివర్సిటీని మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికే యూనివర్సిటీ యొక్క పరువు, ప్రతిష్టలను ప్రైవేట్ అనుబంధ కళాశాలల యాజమాన్యాల వద్ద తాకట్టు పెట్టారని అసహనం వ్యక్తం చేశారు. అనుబంధ కళాశాలల యాజమాన్యాల అడుగులకు మడుగులు ఒత్తుతూ, టెండర్ల కేటాయింపుల్లో రిజిస్ట్రార్ కమిటీ,కమిటీ సభ్యులను మచ్చిక చేసుకుని, ముడుపులు ఇచ్చే వారికే కాంట్రాక్టర్లు ఇస్తున్నారని అన్నారు. రిజిస్ట్రార్ వ్యవహారంపై వీసీకి పలుమార్లు విన్నపించిన ఫలితం శూన్యమని, కాన్వకేషన్ నిర్వహణ అనంతరమే నూతన రిజిస్ట్రార్ ను నియమిస్తామని, హామీ ఇచ్చి, నేటికీ కూడా ప్రస్తుత రిజిస్ట్రార్ నే కొనసాగించడం అనేక సందేహాలను ఇస్తుందని అన్నారు. ప్రస్తుత రిజిస్ట్రార్ బాధ్యతలు చేపట్టిన నాటినుండి నేటి వరకు కూడా నిత్యం వివాదాలకు నిలయంగా మారారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ అధికారులు, ఉన్నత విద్యా మండలి స్పందించి తక్షణమే రిజిస్టార్ ను తొలగించాలని, లేనిపక్షంలో ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు హరీష్ ,రాజు, ఏఐఎస్ఎ నాయకులు రాము, ఆర్పిఎస్ఎఫ్ నాయకులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# కర్నూలు జిల్లాలోని 26 కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయములలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులు స్వీకరణ

కర్నూలు నంది పత్రిక..... కర్నూలు జిల్లాలోని 26 కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయములలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్ లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్రశిక్ష అదనపు పదక సందాలకులు డా. ఎన్.బి. లోకరాజు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలోని 26 ఖ+దీఎ లలో 6వ తరగతి మరియు ఇంటర్ మొదటి సంవత్సరం తరగతిలో 40 సీట్ల చొప్పున, 7, 8, 9,10,12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం విద్యార్థినులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.ౄనిజ పిల్లలు, అనాథ పిల్లలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్, వేద ౄజ, ౄ, దీజ, మైనారిటీ, ద్రీూ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ముస్లిం మైనారిటీ విద్యార్థినులకు కల్లూరు, ఆదోని నందు ప్రత్యేక పాఠశాలలు కలవు. వాటిలో పేద ముస్లిం విద్యార్థినులకు అధిక ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. 12.03.2026 వ తేదీ నుండి 01.04.2026 వ తేదీ వరకు ఖజూన్స్రఎజ.ఖజూఎటంం.ఱఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చు. ఆన్ లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్స్ కొరకు పరిగణించబడతాయి. ఎంపికైన విద్యార్థినులకు ఫోన్ ద్వారా సమాచారం పంపబడుతుంది. మరిన్ని వివరాలకు సమీపంలోని కేజీబీవి ప్రిన్సిపాల్స్ ను గాని లేదా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారిని 9000204936 ద్వారా సంప్రదించాలని తెలిపారు.

# వైసీపీ కార్యకర్త మృతి -

**నివాళులర్పించిన మాజీ మంత్రి బుగ్గన.**



బేతంచెర్ల మార్చి 9 ( నందిపత్రిక ). బేతంచెర్ల పట్టణంలోని కోటపేట కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త షేక్ జిలాన్ భాష ( 62 సం.లు ) గుండెపోటుతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి జిలాన్ భాష ఇంటికి వెళ్లి ఆయన మృతి పట్ల సంతాపం తెలియ జేశారు. జిలాన్ బాష మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బుగ్గన వెంట నగర పంచాయతీ చైర్మన్ సి.హెచ్. చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ ముర్తు జావలి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఖాజా హుస్సేన్, జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ షేక్ పిట్టల జాకీర్ హుస్సేన్, కో ఆప్షన్ సభ్యుడు సునీల్, వైసీపీ నాయకులు మనుమోహన్ రెడ్డి, అల్తాఫ్,సలీం, ఖాజా, ఆలీబాబా, ఎస్ ఎస్ ఎస్ ఖాజా, బ్రహ్మ నాయుడు, పబ్లిసిటీ వింగ్ వలి భాష, టౌన్ ఉపాధ్యక్షులు అడపాల తిరుమలేష్, ఆచారి, రహిమాన్, చాంద్, మదీన వలి , తదితరులు పాల్గొన్నారు.



# రేషన్ పంపిణీపై ఫిర్యాదు ప్రజలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి:టిడిపి బీసీ నాయకుడు కటారి వెంకట కృష్ణయ్య



పోరుమామిళ్ల మార్చి 9 ( నంది పత్రిక ):కడప జిల్లా పోరుమామిళ్ల మండలం చిన్నాయపల్లె గ్రామంలోని షాప్ నంబర్ 19 మరియు 20 వద్ద రేషన్ పంపిణీ విషయంలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలువడ్డాయి. షాప్ల వద్ద డబ్బాలు పెట్టి రేషన్ అందిస్తున్నారని, కిలో అమెరికా బియ్యం నష్టపోతున్నామని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు సరైన విధంగా సరుకులు అందడం లేదని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై టిడిపి బీసీ నాయకుడు కటారి వెంకటి కృష్ణయ్య యాదవ్, బీజేపీకి చెందిన బలిజ మండల ఉపాధ్యక్షుడు కాశం గురయ్య స్పందించారు. ప్రజలకు రావాల్సిన రేషన్ సరుకులు పారదర్శకంగా పంపిణీబ కావాలని వారు కోరారు. ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయప్రతాపరెడ్డి దృష్టి సారించి, మండలంలోని అన్ని డీలర్ షాపులపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి సరైనటువంటి లబ్ధిదారులకు న్యాయం చేయాలని వారు కోరారు. గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా సరైన విధంగా రేషన్ పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కూడా వారు సూచించారు., ఏవైనా అక్రమాలు ఉన్నట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు అన్నారు. దీంతో గ్రామ ప్రజలకు న్యాయం జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# యాగంటి, శ్రీ ఉమామహేశ్వర స్వామికి పల్లకి సేవ

బనగానపల్లె మార్చి 9నందిపత్రిక యాగంటి ఉమామహేశ్వరులకు సోమవారం పల్లకి సేవ ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.పాండురంగా రెడ్డి, ఆలయ చైర్మన్ మౌళీశ్వర రెడ్డి, పాతపాడు సర్పంచ్ మహేష్ రెడ్డి, అర్చకులు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు



# సంక్షేమ అధికారిని సస్పెండ్ చేయాలి

నంద్యాల ప్రతినిధి. మార్చి 09 . (నంది పత్రిక ):విద్యార్థుల సమస్యలు, గాలికి వదిలివేసిన బనగానపల్లె బిసి బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి సురేష్ ని సస్పెండ్ చేయాలని,మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల బాయ్స్ హాస్టల్ ప్రిన్సిపాల్ ని కూడా సస్పెండ్ చేయాలనికోరుతూ నంద్యాల జిల్లా డిఆర్ఓ రాము నాయక్ కు విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్, రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందెల ఓబులేసు, తెలుగు రాష్ట్ర విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజ,నంద్యాల జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ బనగానపల్లె బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంలో సమస్యలు అనేకం వున్నాయని,వార్డెన్ సురేష్ వారానికి రెండు సార్లు మాత్రమే హాస్టల్ కి వస్తారని,హాస్టల్ కి వచ్చిన రెండు రోజులు కూడా విద్యార్థులు సమస్యలు చెబితే పట్టించుకోరని,కేవలం ఆఫీస్ కి మాత్రమే పరిమితం అవుతున్నారని,ముఖ్యంగా గత 3 నెలల నుంచి హాస్టల్లో త్రాగడానికి మరియు కాలకృత్యాలు, బట్టలు ఉతకడానికి మరియు స్నానం చేయడానికి, సరిపడ నీరు లేకపోవడం తో పక్కనే వున్నా ఎస్ఆర్బిసి కాలువ లోకి



వెళ్లి తమ అవసరాలు తీర్చుకుంటున్నారు అని, అక్కడ ప్రమాదవాష్యాతూ ఏదైనా జరగరాని సంఘటన జరిగితే భాద్యతలు ఎవరు వహిస్తారని,హాస్టల్ నందు నీళ్లు పూర్తి స్థాయిలో లేకపోవడంతో 50 మందికి పైగా విద్యార్థులు తమ స్వంత ఊర్ల నుంచి ప్రయాణం చేస్తు మోడల్ స్కూల్ కి వస్తున్నారని, హాస్టల్లో లేని విద్యార్థులు స్కూల్ కి హాజరైనప్పుడు హాస్టల్ వాచమెన్ విద్యార్థులకు ఎఫ్అర్ఎస్ తీసి విద్యార్థుల సొమ్ము వార్డెన్ సురేష్ కాజేస్తున్నారని,భోజనం మెనూ ప్రకారం వడ్డించడం లేదని, నాణ్యత లేని భోజనం వదిస్తున్నారని దీని వల్ల విద్యార్థులు చాలా అవస్థలకు గురవుతున్నారనీ,క్లాస్ రూములు, విద్యార్థుల పడుకునే రూములు, తక్కువగా ఉండడం, విద్యార్థుల ఎక్కువ సంఖ్యలో ఉండడం తో సరిపడ వసతులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు విపరీతమైన దోమలు, ఈగలు, క్రిమికిటకాలు సరైన పరిశుభ్రత లేకపోవడంతో జ్వరాలు, అనారోగ్యలు సంభవిస్తే సరైన వైద్యం కూడా అక్కడ లేదని విద్యార్థుల తెలియజేసారు.

గత కొన్ని రోజుల కిందట వార్డెన్ కి విద్యార్థులు హాస్టల్ లోకి పాములు వస్తున్నాయని ఫిర్యాదు చేస్తే వార్డెన్ సురేష్ పాములు నివసించే ప్రదేశంలో మనం వున్నం కాబట్టి పాములు వస్తూనే ఉంటాయనీ ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని,అక్కడ సిబ్బంది వంట రూములో నుండి కూరగాయలు, కిరాణా వస్తువులు, పాల ప్యాకెట్లు విటన్నిటి విద్యార్థుల కు సరైన విధంగా అందజేయకుండా పక్కదారి పట్టిస్తూ సొమ్ము చేసుకుంటున్నరని కాబట్టి ఈ సమస్యలకు కారణమైన వార్డెన్ ను విధులు నుండి తొలగించాలని వారు డిఅర్ఓ కి ఫిర్యాదు చేశారు.

# వై జంక్షన్ నందు సర్కిల్ ఏర్పాటు చేయండి

**మల్లెల పుల్లారెడ్డి**



కర్నూలు నంది పత్రిక... బళ్లారి రోడ్డు ఉల్టాల రోడ్డు ఐదు రోడ్లు కలిసి ఉన్నాయి . ఇక్కడ ప్రతిరోజు వాహనాలు రద్దు ఎక్కువగా ఉంటుంది రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువ జరుగుతూ ఉంటాయి. కావున ఇక్కడ జంక్షన్ సర్కిల్ ఏర్పాటు చేయాలని అక్కడ నాయకులు మల్లెల పుల్లారెడ్డి నాయుడు కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలను అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని సమస్య అని చెప్తానే అధికారులు దరిదాపులకి రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మీరు అయిన ఈ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ కు తెలియజేశారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపండి



**జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా**

వై ఎస్ ఆర్ కడప, బ్యూరో చీఫ్ మార్చి 9: నంది పత్రిక సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందిన అర్జీలకు అధికారులు వారు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా పేర్కొన్నారు.. సోమవారం కలెక్టరేట్ లోని సభాభవన్ సమావేశపు మందిరం నందు..ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డిఆర్వో విశ్వేశ్వర నాయుడు,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

**ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ...**

అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో అర్జీలు సమర్పించడంజరుగుతుందని వారికి నాణ్యమైన,సంతృప్తి స్థాయి లో పరిష్కారం చూపే విషయంలో అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ను ఇచ్చి నిర్వహిస్తోందని,ఇందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగాపరిష్కరించాలన్నారు. ఎండార్స్ మెంట్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.జిల్లా అధికారులు వారికి అందిన అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించి సమీక్షా చేయాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..

1) కడపకు చెందిన షేక్ సలీమ్ గారు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. 2) కమలాపురం మండలం కలసపాడు గ్రామానికి చెందిన జి. అనంతనాయుడు గారు రేషన్ కార్డులో తమ కూతురు పేరును నమోదు చేయవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. 3) కమలాపురం మండలం ఎల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన చిన్న ఓబులేసు గారు కొత్త పైప్లైన్ కనెక్షన్ కోసం అర్జీ సమర్పించారు. 4) జమ్మలమడుగు మండలానికి చెందిన లక్కిరెడ్డి సాంబశివరెడ్డి గారు రాస్తాకు సంబంధించిన భూ సమస్య ను పరిష్కరించవలసిందిగా అర్జీ సమర్పించారు. 5) పెండ్లిమర్రి మండలం గంగపేరూరు గ్రామానికి చెందిన మామిడి మురళి మోహన్ గారు తమ వ్యవసాయ భూమిలో బోరు అవసరార్థం విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. 6) రాజంపేట మండలానికి చెందిన యం. మల్లికార్జున గారి తండ్రి ఆర్టీసీలో పని చేస్తూ స్వచ్ఛంద విరమణ (వాలంటరీ రిటైర్మెంట్) పొందారు. ఆయనకు పెన్షన్ మంజూరు చేసి త్వరితగతిన



న్యాయం చేయవలసిందిగా అర్జీ సమర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ, కో-ఆపరేటివ్ శాఖ అధికారి వెంకటసుబ్బయ్య,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వారానికి ఒక్క సారే నీల్లు వస్తున్నాయని బుగ్గనకు తెలిపిన కాలనీ వాసులు.



బేతంచెర్ల మార్చి 9 ( నందిపత్రిక ). బేతంచెర్ల పట్టణంలోగల కోట పేట నివాసితులు సోమవారం మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డితో, తమ కోట పేట కాలనీకి మంచి నీరు వారానికి ఒక్క రోజు మాత్రమే వస్తున్నాయని మహిళలు వివరించారు.బుగ్గన స్పందిస్తూ డోన్ నియోజకవర్గము లోని అన్ని గ్రామాలకు తాగు నీరు అందివ్వడమే లక్ష్యంగా 351 కోట్ల రూపాయలతో బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాలలోని అన్ని గ్రామాలకు నీరు అందించే గోరుకల్లు రిజర్వాయర్ నుండి పైపులైన్ ద్వారా మన వైసిపి ప్రభుత్వం ఒక బృహత్తర మంచి నీటి పథకం 351 కోట్లతో చేపట్టిందని అన్నారు. ఇప్పుడు ఈ పథకం నత్త నడకన సాగుతుందని అన్నారు.

# పెరిగిన వంటగ్యాస్ ధరలు సామాన్యుడి వంటింట్లో మంటలు: సిపిఐ

**వంటగ్యాస్ ధరల పెంపు - సామాన్యుడిపై పెను భారము**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్డమాను వీర శేఖర్**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఆగ్రహం**




బద్వేల్ మార్చి 09నంది పత్రిక : నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న తరుణంలో, కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్‌పై ఒక్కసారిగా 60 రూపాయలు పెంచడం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు కోలుకోలేని దెబ్బ. ఇప్పటికే పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలతో సతమతమవుతున్న ప్రజలపై ఈ అదనపు భారం 'గోరుచుట్టుపై రోకలిపోటు'లా మారింది.

**పెరుగుతున్న భారము:** గత కొన్నేళ్లుగా గ్యాస్ ధరలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. ఒకప్పుడు 400-500 రూపాయలకే లభించిన సిలిండర్, ఇప్పుడు వెయ్యి రూపాయల దరిదాపుల్లోకి చేరింది. తాజాగా పెంచిన 60 రూపాయలతో సామాన్యుడి నెలవారీ బడ్జెట్ తలకిందులవుతోంది. ముఖ్యంగా కూలీలు, చిరుద్యోగులు తమ ఆదాయంలో ఎక్కువ భాగం కేవలం గ్యాస్ కోసమే వెచ్చించాల్సి రావడం బాధాకరం ప్రభావం గ్యాస్ ధరల పెంపు కేవలం వంటింటికే పరిమితం కాదు. ఇది పరోక్షంగా హోటళ్లు, ఇతర ఆహార పదార్థాల ధరల పెరుగుదలకు కూడా కారణమవుతుంది. సామాన్యుడు కనీసం పోషకాహారం కూడా తీసుకోలేని పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్లో ధరల పెరుగుదలను సాకుగా చూపుతున్నప్పటికీ, ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాయితీలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అచ్చే దిన్" (మంచి రోజులు) వస్తాయని ఆశించిన ప్రజలకు, ఈ ధరల పెంపు నిరాశనే మిగిల్చింది. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన ధరను ఉపసంహరించుకోవాలి లేదా రాయితీ (సబ్సిడీ) మొత్తాన్ని పెంచి సామాన్యుడికి ఊరట కలిగించాలి. ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ మండల సహాయ కార్యదర్శి కోడూరుకేశవ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, సనమాల చెన్నయ్య పాల్గొన్నారు

## కుప్పంలో పర్యటించిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్



చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) మార్చి 09: కుప్పం నియోజకవర్గంలోని పలు పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, చౌక ధరల దుకాణాలను ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ కమిషన్ చైర్మన్ తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం కుప్పం డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ తో ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్ రెడ్డి సమావేశమయ్యారు. కుప్పం పర్యటనలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ కు తెలియజేశారు

## నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్ షిప్ కు విద్యార్థినులుఎంపిక



బనగానపల్లె మార్చి 9నందిపత్రిక బనగానపల్లె జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎనిమిది మంది నేషనల్ మీన్ మెరిట్ స్కాలర్ షిప్ కు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం జరిగిన నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలలో నంద్యాల జిల్లా లో అత్యధికం గా 8 మంది ఒకే పాఠ శాల నుండి ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భం గా ఎంపికైన విద్యార్థినులను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ప్రసాదరావు ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,లక్ష్మణమూర్తి, రామ్మోహనరెడ్డి, శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయిని లు నీలిమ,ఫిర్దోష్,వరలక్ష్మి, లక్ష్మీ దేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను ఖచ్చితంగా తనిఖీ చేయాలి



**రెవెన్యూ క్లినిక్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి**

**జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్**

కర్నూలు, నంది పత్రిక.....ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను ఖచ్చితంగా తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ ఆర్డీఓ, తహసిల్దార్, ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్, హౌసింగ్, రెవెన్యూ తదితర అంశాలపై జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను, అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్డీఓ లు, తహసిల్దార్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. ముఖ్యంగా మిడ్ డే మిల్స్ లో విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యత, రుచి ఏ విధంగా ఉందనే విషయాలను తనిఖీ చేయాలన్నారు. హౌసింగ్ అంశంలో కూడా ప్రజల నుండి సానుకూల స్పందన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ హౌసింగ్ పిడి ని ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి ఆప్షన్3 కింద కాంట్రాక్టర్ లు నిర్మించిన ఇళ్లలో 2 వేల 522 ఇళ్లలో నిర్మాణ లోపాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 1521 ఇళ్ల నిర్మాణాల లోపాలను సరిచేయడం జరిగిందని, మిగిలిన 1001 వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉగాది నాటికి పూర్తి చేయాల్సిన ఇళ్ల నిర్మాణాలలో భాగంగా గత వారంతో పోలిస్తే ఆదోని రూరల్, ఆస్పరి, చిప్పగిరి, దేవనకొండ, హాలహర్వి మరియు కర్నూలు మండలాల్లో ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి పురోగతి లేకపోవడంపై జాయింట్ కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయికి వెళ్లి లబ్ధిదారులను స్వయంగా కలిసి మాట్లాడితేనే ఫలితాలు వస్తాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ూ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను ప్రాధాన్యతతో పూర్తి చేయాలన్నారు.



రెవెన్యూ క్లినిక్ కి సంబంధించి పరిష్కరించాల్సిన సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. అందులో ప్రధానంగా వర్గీకరణ మార్పు నిషేధిత జాబి అంశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇనామ్ భూములకు సంబంధించిన వాటివి కూడా ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మ్యుటేషన్ కి సంబంధించి వచ్చిన అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. సుమోటో వెరిఫికేషన్ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పంపించాలని తహసిల్దార్ లను ఆదేశించారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. అదే విధంగా క్లెయిమ్స్, డెమోగ్రాఫిక్ కరెక్షన్ కి సంబంధించిన వాటిని త్వరితగతిన డిస్పోస్ చేయాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ ఓ సి. వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, డి ఈ ఓ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వలసల నివారణకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు, నంది పత్రిక....వలసల నివారణకు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు.విశాఖపట్నంలోని ూ1 గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో నీతి ఆయోగ్ నిర్వహించిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్స్ & బ్లాక్స్ ప్రోగ్రామ్ కు సంబంధించి ప్రాంతీయ ఉత్తమ పద్ధతుల సెమినార్ లో జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సెమినార్ లో "గ్రీన్ ఆనియన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్" అనే అంశంపై జిల్లా కలెక్టర్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజంటేషన్ ఇస్తూ చిప్పగిరి, మద్దికెర, హోళగుంద వంటి ఆకాంక్షాత్మక మండలాల్లో సాగులో ఎక్కువ భాగం వర్షాధార వ్యవసాయంపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. దీని కారణంగా, చాలా మంది జీవనోపాధి అవకాశాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళతారన్నారు.ఈ సమస్యను పరిష్కరించడానికి మరియు గ్రామీణ ఉపాధిని సృష్టిస్తూ వలసలను అరికట్టడానికి, హోళగుంద మండలంలో ఉల్లిపాయ కు సంబంధించి గ్రీన్ టాప్ లీవ్స్ డీహైడ్రేషన్ యూనిట్ చిన్న తరహా పరిశ్రమ స్థాపించబడిందన్నారు. ఈ యూనిట్ వ్యవస్థాపకునికి ఆదాయ ఉత్పత్తిని సులభతరం చేస్తుందన్నారు. వ్యవస్థాపకుని తో పాటు 6 మందికి ప్రత్యక్ష ఉపాధిని, 100 మందికి పైగా రైతులకు పరోక్షంగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.ఈ యూనిట్ స్థాపన ఖర్చు దాదాపు రూ. 7.4 లక్షలు కాగా యూనిట్ నుండి నెలకు స్థూల రాబడికి సంబంధించి రూ.2,88,750/-, నిర్వహణ ఖర్చు నెలకు 2,10,000/ మరియు నికర లాభం నెలకు రూ.78,750/- ఉంటుందన్నారు. ఈ రకమైన యూనిట్లను జిల్లాల్లో ఏర్పాటు చేయాలని యోచిస్తున్నామని కలెక్టర్ వివరించారు.




# ఉపాధి హామీ పనిలో పాత విధానం మస్టర్ ని కొనసాగించాలి- ప్రజా సంఘాలు



పాములపాడు మార్చి 9 ( నంది పత్రిక)-: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పాత పద్ధతి అయిన మస్టర్ గ్రూప్ ఫోటో విధానంలోనే కొనసాగించాలని జిరాంజీ చట్టంలో తీసుకువచ్చిన ఫేస్ రికగ్నైజేడ్ ఈకేవైసీ సిస్టమును తొలగించాలని ఉపాధి కూలీలు ప్రజాసంఘాల నాయకులైన సోషల్ వర్కర్ కలబడి నాగరాజు మాల మహానాడు నాయకులు కే అంకన్న ఎస్సీ ఎస్టీ మానిటరి కమిటీ మెంబర్ లింగాల స్వాములు ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో ఏపీవోకు వినతి పత్రం అందించి నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పనులను చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. అయితే ఉపాధి హామీ కూలీల హాజరు విషయమై ఉపాధి కూలీలకు గతంలో ఏర్పాటు చేసిన అటెండెన్స్ గ్రూప్ ఫోటో మస్టర్ విధానం మెరుగ్గా ఉండేదని.ఇప్పుడు ప్రతి ఒక్కరికి ఫేస్ యాప్ ద్వారా తీసుకోవడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆవేదన ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కొక్కరికి దాదాపు పది నుంచి ఇరవై నిమిషాలు సమయం తీసుకుంటుందని గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ సమస్య తీవ్రంగా ఉండడంతో. కొంతమందికి అటెండెన్స్ కూలీలకు ఫేస్ యాప్ ద్వారా సర్వర్ ప్రాబ్లం వలన హాజరు పడకపోవడం వల్ల వేతనాలు అందుతాయో లేదో అని కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు ఈ కేవైసీ సిస్టం ద్వారా ఫోటో మ్యాచింగ్ కాక ఉపాధి కూలీలు గంటల తరబడి ఫోటో స్కానింగ్ కోసం వేచి చూస్తున్నారన్నారు ఉదయం ఒక ఫోటో మధ్యాహ్నం వేల ఒక ఫోటో వస్తున్నాడంతో మండుటెండలలో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు అంతేగాక ఉపాధి పని చేసే ప్రదేశాలు గ్రామాలకు ఐదారు కిలోమీటర్లు దూరంలో ఉండడంతో నెట్వర్క్ సమస్య సర్వర్ ప్రాబ్లం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయన్నారు కావున పాత పద్ధతి అయిన గ్రూప్ ఫోటో మస్టర్ విధానాన్ని అలాగే కొనసాగించాలని జిల్లా ఉన్నతాధికారులకు నివేదికను అందించాలన్నారు ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ

ఈ విషయంపై ఉపాధి హామీ పీడీ కి. ఉపాధి కూలీలు కోరిన విధంగా సమస్యను ఉన్నత అధికారులకు తెలియజేస్తామన్నారు ఉపాధి కూలీలకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకుంటామని కూలీలకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలోఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# డోన్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి పచ్చజెండా




**ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వినతులకు సానుకూల స్పందన**

నంది పత్రిక -డోన్ డోన్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి కీలక ప్రతిపాదనలు సమర్పించారు. నియోజకవర్గంలోని చిరకాల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఆయన అందించిన వినతులకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, పరిపాలనా సౌలభ్యం కోసం డోన్ నియోజకవర్గాన్ని తిరిగి కర్నూలు జిల్లాలో కలపాలని కోరారు. డోన్ పట్టణంలోని రెండు ప్రధాన రైల్వే గేట్ల వద్ద నిరంతరం ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ర్యాంపింగ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. నియోజకవర్గంలోని చెక్ డ్యామ్‌ల మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, తద్వారా భూగర్భ జల మట్టం పెంచాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఆధునిక హంగులతో కూడిన ఇంటిగ్రేటెడ్ టర్మినల్ మార్కెట్ ఏర్పాటు కోసం 50 కోట్ల రూపాయల ప్రతిపాదనను అందజేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు మరియు భవిష్యత్తు అవసరాల కోసం రింగ్ రోడ్డు అత్యవసరమని వివరించారు. డోన్ ప్రాంతంలోని ఖనిజ సంపదను దృష్టిలో ఉంచుకుని, స్థానిక యువతకు ఉపాధి కల్పించేలా బ్యాచిలర్ మైనింగ్ కళాశాల మంజూరు చేయాలని కోరారు. మైనర్ ఇరిగేషన్ పరిధిలోని అన్ని కుంటలకు మరియు చెరువులకు హంద్రీనీవా ద్వారా నీరు నింపి, రైతులకు శాశ్వత సాగునీటి పరిష్కారం చూపాలని విన్నవించారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై, అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి వివరించిన అంశాలన్నీ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కీలకమని గుర్తించిన ముఖ్యమంత్రి వీటన్నింటినీ సానుకూలంగా పరిశీలించి త్వరలోనే నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. డోన్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు.



## వైసీపీ బూత్ కమిటీ కన్వీనర్ బంధువు మృతి కి నివాళి

బనగానపల్లె మార్చి 9నందిపత్రిక బనగానపల్లె పట్టణం రాజు కాలనీ కి చెందిన వెంకట్రామిరెడ్డి గారి తల్లి ,100 వ బూత్ వైఎస్సార్సీపీ పార్టీ కమిటీ కన్వీనర్ సత్యంరెడ్డి మేనత్త రామసుబ్బమ్మ (83 సంవత్సరాలు) అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి ఆమె మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త దోనపాటి యాగంటి రెడ్డి ,సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి, పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి,మిట్టపల్లి చిన్నన్న, కొప్పెర్ల శేఖర్ రెడ్డి, తదితరులు నివాళులర్పించారు.



# "స్మార్ట్ కిచెన్" దేశానికే ఆదర్శం- నీతి ఆయోగ్ ప్రశంసలు




## నీతి అయోగ్ ప్రాంతీయ సదస్సు లోనీతి ఆయోగ్ ఉప కార్యదర్శి సత్కారం అందుకున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి...

**వైయస్సార్ కడప బ్యూరో చీఫ్ మార్చి 9 నంది పత్రిక**వైయస్సార్ కడప జిల్లాలో ప్రారంభించిన స్మార్ట్ కిచెన్ దేశానికే ఆదర్శమని నీతి అయోగ్ ప్రాంతీయ సదస్సులో నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి గౌరవ్ కత్యార్,సభ్యులు కొనియాడారు.

సోమవారం విశాఖపట్నంలో నూ1 గ్రాండ్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం (ఏడీపీ), ఆకాంక్షిత మండలాల కార్యక్రమం (ఏబీపీ ) లో భాగంగా దక్షిణ ప్రాంత నీతి ఆయోగ్ ప్రాంతీయ సదస్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వారు ప్రశంసలు అందుకున్నారు.ఈ సమావేశంలో "స్మార్ట్ కిచెన్" కార్యక్రమాన్ని ఉత్తమ పద్ధతి గా ప్రదర్శించారు. దక్షిణ భారత రాష్ట్రాల నుంచి వచ్చిన ఆకాంక్షిత జిల్లాలు, మండలాల ప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. "స్మార్ట్ కిచెన్" కార్యక్రమం ద్వారా ఆహార తయారీ వ్యవస్థలో సామర్థ్యం,పరిశుభ్రత మరియు పోషకాహార నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగాపెట్టుకున్నామన్నారు.ఈ నమూనాను ఇప్పటికే జిల్లా లోని పలు ప్రాంతాల్లో విజయవంతం గా అమలు చేయడం జరిగిందన్నారు.. దీని ద్వారా ఆహారనిర్వహణ, పంపిణీ వ్యవస్థలో గణనీయమైన మెరుగుదల కనిపించిందనీ తెలిపారు. విద్యార్థులందరికీపరిశుభ్రమైన ఆహారాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే దిశగా పరిశీలిస్తోందని తెలిపారు.స్మార్ట్ కిచెన్ వినూత్న కార్య క్రమాన్ని ప్రశంసిస్తూ నీతి ఆయోగ్ ఉప కార్యదర్శి గౌరవ్ కత్యార్,ఆంధ్రప్రదేశ్ ప్రణాళిక విభాగం సంయుక్త కార్యదర్శి అనంత్ శంకర్,అలాగే నీతి ఆయోగ్ ఆకాంక్షిత జిల్లాలు మరియు మండలాల కార్యక్రమ అదనపు కార్యదర్శి,మిషన్ డైరెక్టర్ రోహిత్ కుమార్ జిల్లా పరిపాలన తీసుకున్న చర్యలను అభినందించారు.ఈ సదస్సు లో సభ్యులు మాట్లాడుతూ... ఆకాంక్షిత జిల్లాలు మరియుమండలాలు విజయవంతమైన పాలన విధానాలు,వినూత్న పరిష్కారాలను పంచుకుని సామాజిక-ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఒక వేదికగా నిలిచిందన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా యంత్రాంగం అమలు చేసిన "స్మార్ట్ కిచెన్" కార్యక్రమం ను ఇతర జిల్లాలు,రాష్ట్రాల్లో కూడా అమలు చేసే దిశగా ముందుకెళు_న్నామని వారు పేర్కొన్నారు.




# ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన బీసి రాజారెడ్డి

### రూ.12 లక్షల సొంత నిధులతో వాటర్ ప్లాంట్ నిర్మించి ప్రారంభించిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె మార్చి 9నందిపత్రిక** పడమటి పల్లెల ప్రధాన రహదారిలో సాదుకొట్టం గ్రామం వద్ద సొంత డబ్బులతో ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. బనగానపల్లె - ప్యాపిలి ప్రధాన రహదారిలో సాదుకొట్టం గ్రామం వద్ద తల్లిదండ్రులు కీ.శే. బిసి గుర్రెడ్డి, బిసి లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం రూ.12 లక్షల సొంత నిధులతో బిసి రాజారెడ్డి ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను నిర్మించారు. సోమవారం సాయంత్రం సంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ ప్రధాన రహదారి వెంట ప్యాపిలి, డోన్ , యాగంటి తదితర ప్రాంతాలకు నిత్యం వందలాది వాహనాలు తిరుగుతుంటాయని, అలాగే ద్విచక్రవాహదారులు, ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి కి వెళ్లే భక్తుల సౌకర్యార్థం, చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా ఈ ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు బిసి రాజారెడ్డి తెలిపారు. ముఖ్యంగా నీటిని చాలా మంది దుర్వినియోగం చేస్తుండడం సరైన పద్ధతి కాదన్నారు. మానవ జీవితానికి నీటి వనరు ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని లక్ష్యంతోనే ప్రధాన రహదారుల్లో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు గోర్లగుట్ట , మద్దిలేటి స్వామి క్షేత్రం, గాజులపల్లి సమీపంలో, బనగానపల్లె అయ్యప్ప స్వామి ఆలయం వద్ద, సాధుకొట్టం వద్ద మొత్తం ఐదు ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేశామన్నారు. వాటి నిర్వహణ బాధ్యత, కరెంట్ బిల్లులు సొంత డబ్బులతో చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే ప్రార్థనా మందిరాలు, ప్రభుత్వ హాస్టల్లో ఇప్పటివరకు 10 కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలు, వాహనదారులు, విద్యార్థిని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని బిసి రాజారెడ్డి కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పడమటి పల్లెల ప్రజలు పాల్గొన్నారు.



# అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి ప్రపంచ శాంతి వర్ధిల్లాలి.






**కర్నూలు నంది పత్రిక.....** ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడులు నిరసిస్తూ వార్త కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ లోని జిల్లా పరిషత్ ఎంపీపీ హాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి. బి. గిడ్డయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది.. ఈ సదస్సునుద్దేశించి ప్రముఖ ఆర్థిక సామాజిక విశ్లేషకులు డి. పాపారావు , ప్రోగ్రెసివ్ ఫోరం రాష్ట్ర నాయకులు,కేల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బుడిగే జమిందార్ గారు మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థపతనంలో పడిపోయిందని దానిని అధిగమించడానికి అమెరికా దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనేక దేశాలపై టారిఫ్ల విధిస్తూ ప్రపంచ పోలీసుల వ్యవహరిస్తున్నాడని, ఒక సార్వభౌమ దేశమైనటువంటి వెనిజులా దేశ అధ్యక్షుడు మధురోను అతని భార్యను ఆ దేశం పై దాడి చేసి అమెరికాలో బందీ చేశాడని, ప్రపంచ సమరం నిలవల్లో 13 శాతం ఆయిల్ నిల్వలు ఉన్నటువంటి ఇరాను అత్యధిక నిలువ ఆయిల్ నిలువలు ఉన్నటువంటి వెనిజులలో అమెరికా అధిపతి నిలుపుకోవడానికి అలాగే నేడు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దేశాలు దాడి చేసి ఆ దేశ అధ్యక్షుడు కామినేని అతని కుటుంబాన్ని చంపించి ప్రపంచ పోలీసుల వివరించేందుకు ప్రయత్నం చేస్తున్నాడని కామేని మరణంతో ఇరాన్ పగ తీర్చుకోవడానికి అమెరికా దేశాలైన కువైట్ ఇరాక్ దేశాల లోని అమెరికా సైనిక శిబిరాలపై దాడులు నిర్వహించి యుద్ధం జఠలం చేస్తున్నది. ఇది కొనసాగితే అమెరికా నాటో దేశాలు ఒకపక్క ఇరాన్ రష్యా చైనా ఉత్తరకొరియా వియత్నం మరోపక్క మూడో ప్రపంచ యుద్ధం వచ్చేటువంటి పరిస్థితులు కల్పిస్తున్నాయి. ప్రపంచంలో యుద్ధం వల్ల అనేకమైనటువంటి సమస్యలు ఉత్పన్నమైతాయని ముఖ్యంగా అమాయకులైనటువంటి ప్రజలు పిల్లలు చనిపోతున్నారని యుద్ధాన్నినివారించి, ప్రపంచ శాంతిని కాపాడాలని వారన్నారు. అలాగే భారతదేశం పైన కూడా 18 శాతం సుఖాలు విదేస్తున్నటువంటి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆగడాలకు భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల ఒగ్గుతున్నాడని ఇరాన్ దేశ అధ్యక్షుడు కామేని అతని కుటుంబం మృతి చెందిన వెంటనే సంతాప గూడెం తెలియజేయడం ఎంతో విచారకరమని భారతదేశానికి వచ్చినటువంటి ఇరాన్ నావలపై అమెరికా దాడులు చేసినప్పటికీ ఏమి పట్టించుకోలేదని ఇప్పటికీ భారతదేశానికి రష్యా నుండి సమృద్ధిగా చేసుకోవడానికి నెల రోజులు నేనే పర్మిషన్ ఇచ్చానని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ చెప్పడం ఎంతో గర్హనీయమని వారన్నారు. కిరణ్ ఇజ్రాయెల్ అమెరికా యుద్ధం అనుద్దంగా మారితే ప్రపంచం అంతమవుతుందని మానవాళి మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని యుద్ధాలు నివారించేందుకు ప్రపంచ శాంతిని కాపాడేందుకు కృషి చేయాలని వారు ఇతవు పలికారు. ఈ కార్యక్రమానికి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రామాంజనేయులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, ఈరోజు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథంతెలుగుదేశం పార్టీ నాయకులు రాజశేఖర్, ప్రజాస్వామ్య హక్కుల ఐక్యవేదిక జిల్లా నాయకులు రామకృష్ణారెడ్డి, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న జనవిజ్ఞాన వేదిక నాయకులు బ్రహ్మారెడ్డి హాజరై ప్రసంగించారు.

# టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ విజేతలకు బహుమతులు



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 9, నంది పత్రిక** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ప్రజ్ఞా వికాస్ పరీక్షలో ఆళ్లగడ్డ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్, కమిటీ మెంబర్స్ ప్రజ్ఞ, శ్రీ రాఘవేంద్ర, శ్రీ చైతన్య ,ఎద్దుల పాపమ్మ స్కూల్స్ మేనేజ్మెంట్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్, సోషల్ మీడియాకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇవన్నీ పక్కనపెట్టి పోటీ పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యార్థుల్లో భయం పోగొట్టడం కోసం ఈ టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ పరీక్ష విద్యార్థులకు ఉపయోగపడుతుందనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్స్ సంతోష్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 2కె రన్ నిర్వహణ.







**కేసముద్రం, మార్చి 09(నంది పత్రిక)**:కేసముద్రం మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు మున్సిపల్ కమిషనర్ టి.శ్రీనివాస రావు పర్యవేక్షణలో సోమవారం 2కె రన్ కార్యక్రమం నిర్వహించారు. కేసముద్రం అయ్యప్ప టెంపుల్ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల నుండి జ్యోతిబా పూలే విగ్రహం వరకు నిర్వహించిన 2కె రన్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అల్లం రమ నాగేశ్వర్ రావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజా పాలన, పరిశుభ్రత సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని, ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుకొని పచ్చని మొక్కలు నాటుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రావుల వినయ్, వేముల భారతి, తరాల వీరేష్ యాదవ్, బానోతు అరుణకుమారి, మున్సిపల్ సిబ్బంది, కళాశాల, పాఠశాలల విద్యార్థులు, ప్రిన్సిపల్స్, పిఇటి టీచర్లు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఈ నెల 11న త్రాగునీటి సరఫరాకు అంతరాయం.

### కమిషనర్ ఎన్. మౌర్య.

**తిరుపతి బ్యూరో చీఫ్ మార్చి 9 నంది పత్రిక** నగరంలో తెలుగుగంగ నీటి సరఫరా పైప్ లైన్ మరమ్మతులు చేయనున్న కారణంగా ఈ నెల 11 వ తేదీ త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరానికి నీటి సరఫరా చేయు తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ మెయింటెనెన్సు చేయుటలో భాగంగా లీలా మహల్ పంపింగ్ స్టేషన్ నుండి పళణి ఈ.యల్.యస్.ఆర్ వరకు ఉన్న 600 యం.యం. డయా పంపింగ్ మెయిన్ పైపు లైను, లీలా మహల్ రోడ్డులోని సి. యస్ సినిమాస్ (ఓల్డ్ దేవేంద్ర థియేటర్) దగ్గర డ్యామేజీ అయి త్రాగునీరు వృథాగా పోతున్నదని గుర్తించామని తెలిపారు. ఈ డ్యామేజ్ అయిన పైపులైన్లు మార్పించుటకు, మరియు మరమ్మతులు పనిని చేపట్టుచున్నందున తిరుపతి నగర ప్రజలకు మార్చి 11 వ తేదీ త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగనుందని తెలిపారు. ఈ మరమ్మత్తుల వలన రాయల్ నగర్ , గోపాలరాజ్ కాలనీ,భైరాగి పట్టెడ, హాథిరంజి కాలనీ, యస్.బి.ఐ కాలనీ, భగత్ సింగ్ కాలనీ, యస్,టి.వి నగర్, కేసవాయన గుంట, రాఘవేంద్ర నగర్, పల్లివీది, బలిజవీది, పూలవీది, మర్రిమాను వీధి, చిన్నకాపు వీధి, బండ్లవీది, సున్నపువీది, జి, యస్, మాడ వీధుల కు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఈ మరమ్మతులకు ప్రజలు సహకరించాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.



# హైదరాబాద్‌లో కర్ణాటక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య!



పని ఒత్తిడి తట్టుకోలేక హైదరాబాద్‌లో ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంది. నగరంలోని కొండాపూర్ సుమధుర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న 32 ఏళ్ల మనుశ్రీ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. గచ్చిబౌలి పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం ఆమె మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మనుశ్రీ కర్ణాటక రాష్ట్రానికి చెందిన యువతి. నిన్న రాత్రి నుంచి ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో తల్లిదండ్రులు పక్క గదిలో ఉంటున్న యువతికి ఫోన్ చేశారు. ఈ క్రమంలో సోమవారం ఉదయం పక్క గదిలో ఉంటున్న యువతి వచ్చి గది తలుపులు తీయడంతో ఫ్యానుకు ఉరివేసుకుని వికతజీవిగా కనిపించింది. అపార్ట్‌మెంట్ సెక్యూరిటీ సిబ్బంది గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# గర్భాశయ ముఖ క్యాన్సర్ నిరోధానికి హెచ్ పి వి వ్యాక్సిన్ ఒక దివ్య ఔషధం.



**14 సంవత్సరాలు వయసుగల ప్రతి బాలికకు హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.**

**ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు వైద్యులు సేవాభావంతో మెరుగైన వైద్య సేవలు అందించాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం బ్యూరో చీఫ్ మార్చి 9 నందిపత్రిక భీమవరం శాసనసభ్యులు, పీఏసీ చైర్మన్, పులపర్తి రామాంజనేయులు భీమవరం ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం సర్వికల్ క్యాన్సర్ (హెచ్ పి వి) వ్యాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పీఏసీ చైర్మన్, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆడపిల్ల ఆరోగ్యంగా ఉంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. మహిళలు సర్వికల్ క్యాన్సర్ వల్ల తమ ప్రాణాలను కోల్పోతున్నారని హెచ్ పి వి వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్ నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ఈ వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల ఎటువంటి దుష్పరిణామాలు ఉండవన్నారు. మహిళలు తమ చుట్టుపక్కల ఉన్న వారికి కూడా ఈ వ్యాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. మహిళలు ఆరోగ్యవంతంగా, దృఢంగా ఉంటే కుటుంబం అంతా సంతోషంగా ఉంటుందన్నారు. 9 నుండి 45 సంవత్సరాల వయసుగల బాలికలు, మహిళలు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించుకోవాలని కలెక్టర్ కోరారు. వ్యాక్సిన్ వేసే సందర్భంలో డాక్టర్లు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొదటి డోసు వ్యాక్సిన్ వేయించుకున్న అనంతరం 6 నెలల తర్వాత రెండవ డోసు వేయడం జరుగుతుంద న్నారు. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు హె చ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించి వారికి బంగారు భవిష్యత్తు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ రూము ప్రారంభించి వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భారతదేశంలో క్యాన్సర్ కారణంగా వేలాది మంది చనిపోతున్నారని, ముఖ్యంగా మన రాష్ట్రంలో మహిళలు బ్రెస్ట్, సర్వికల్ క్యాన్సర్ కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ నిరోధానికి బాలికలు, మహిళలకు హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. కావున 14 సంవత్సరాల వయసుగల బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. తల్లిదండ్రులు తమ ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పోలియో వ్యాక్సిన్ వేయించుకునే విధంగానే, ఈ వ్యాక్సిన్ కూడా తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. దీనివల్ల ఎటువంటి దుష్పరిణామాలు ఉండవన్నారు. క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ దివ్య ఔషధంగా పనిచేస్తుంది అన్నారు. డాక్టర్లు దైవంతో సమానమని, ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు సేవా భావంతో వైద్య సేవ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాబాయి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ దేవ సుదాలక్ష్మి, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణ్ జిత్ ఆనంద్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, బాలికలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.






## డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న





కేసముద్రం, మార్చి 09(నంది పత్రిక):వ్యవసాయంలో డ్రోన్ వాడకం రైతులకు ఉపయోగకరమని కేసముద్రం మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దన్నసరి గ్రామంలో ఎరువుల గోదాం (బతుకమ్మ బొమ్మ) వద్ద పిఏసిఎస్ దన్నసరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ స్ప్రేయర్ ను మున్సిపల్ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ డ్రోన్ వాడకం వల్ల రైతులకు కలిగే ఉపయోగాలు వివరించారు. మనుషులతో కొట్టే లాభంతో పోలిస్తే డ్రోన్ ఖర్చు చాలా తక్కువన్నారు. రైతు సోదరులు డ్రోన్ ను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. డ్రోన్ పై నుంచి కొట్టడం వల్ల పంట అంతటా ఒకేలా మందు పడి దిగుబడి పెరుగుతుందన్నారు. రైతు సోదరులు పాత పద్ధతులను వదిలి, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. డ్రోన్ టెక్నాలజీతో ఖర్చులు తగ్గి, లాభాలు పెరుగుతాయన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. డ్రోన్ స్ప్రేయర్లను ఉపయోగించి ఆధునిక రైతుగా మారాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్, డిసిఓ సంజీవరెడ్డి, సిఇఓ సుల్తాన్, అగ్రికల్చర్ ఏడిఏ శ్రీనివాస్, ఆర్టిఏ డైరెక్టర్ రావుల మురళి, సొసైటి సీఈఓ మల్లా రెడ్డి, ఏఓ వెంకన్న, దన్నసరి గ్రామ అధ్యక్షులు కొండా సురేష్, 3వ వార్డ్ కౌన్సిలర్ దారావత్ కిషోర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.




# అక్షరఆంధ్ర నిరక్షరాస్యత నిర్మూలన లక్ష్యం







**జిల్లాలో మార్చి 15వ తేదీన 69 వేల మంది నిరక్షరాస్య మహిళలకు వ్రాత పరీక్షలు**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 9, నంది పత్రిక నూరు శాతం అక్షరాస్యత, ప్రత్యేక కోర్సులో విద్యతోపాటు జీవన నైపుణ్యాల బోధన చేయటం లక్ష్యం మని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలో "అక్షర ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రతి పది మంది అభ్యాసకులకు ఒక వాలంటీరు శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించి, 69 వేల మంది వయోజనులకు 6 వేల 900 మంది వాలంటీర్లను నియమించి శిక్షణ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. జిల్లాలో మార్చి 15వ తేదీన 69 వేల మంది నిరక్షరాస్య మహిళలకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల సమయం మధ్యలో రెండు గంటల మాత్రమే వ్రాతపరీక్ష రాయడానికి సమయం కేటాయించడం జరుగుతుందని అన్నారు మహిళలకు చదవడం, రాయడం, చిన్నచిన్న లెక్కలు చేయటం వంటి అంశాలపై వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి సబ్జెక్టులో 50 మార్కులు చొప్పున మొత్తం 150 మార్కులకు ఈ వ్రాత పరీక్ష ఉంటాయని అన్నారు. ప్రతి సబ్జెక్టులో 17 మార్కులు సాధించగలిగితే ఉత్తీర్ణత పొందుతారని తెలిపారు. వ్రాత పరీక్షలు ముగిసిన రోజునే పరీక్ష ఫలితాలు విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పరీక్షలలో ఉత్తీర్ణత పొందిన వారికి ప్రభుత్వం పాస్ సర్టిఫికెట్లను జారీ చేయడం జరుగుతుందని అన్నారు.జిల్లాలోని 11 మండలాల్లో హాజరు శాతం తక్కువగా ఉన్నందున నూరు శాతం పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండలంలో ఎంపీడీవో కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఎంఈవో, ఉపాధి హామీ ఏపీవో, వెలుగు ఏపీఎం, సీడీపీవో సభ్యులుగా నియమించడం జరిగిందని తెలిపారు. వయోజనుల్లో నిరక్షరాస్యతను తగ్గించి అక్షరాస్యతను పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ దిశగా ప్రభుత్వం 'అక్షర ఆంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వై.దోసి రెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ కలిసిన పీఎం శ్రీ పాఠశాల విద్యార్థులు



భీమవరం బ్యూరో చీఫ్: మార్చి 9, నంది పత్రిక భీమవరంలోని చింతలపాటి బాపిరాజు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని 26 పి.ఎం శ్రీ పాఠశాలల విద్యార్థినిలకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా గైడ్స్ బృందం సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ వద్ద జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గత నాలుగు రోజుల నుండి శిక్షణలో నేర్చుకున్న అంశాలను బాలికలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కార్యక్రమంలో క్రమశిక్షణ, నైతిక విలువలు, జాతీయ భావం, దేశభక్తి తదిత అంశాలపై అవగాహన కల్పించారన్నారు. ఈ క్యాంపు శిక్షణా కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయి పర్యటనలలో అనేక అంశాలపై అవగాహన కలిగిందని జాయింట్ కలెక్టర్ కు బాలికలు తెలియజేశారు. గైడ్స్ బృందంతో పాటు డీఈవో నారాయణ, సమగ్ర శిక్ష ఏపీసి పి.శ్యాంసుందర్, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రెటరీ ఉంగరాల నాగేశ్వరరావు, గైడ్ టీచర్ కళ్యాణి, పీఎం శ్రీ బిఆర్ఎంవిఎం మున్సిపల్ హై స్కూల్ పాలకొల్లు స్కౌట్ టీచర్ ఎం.వి.ఎస్.ఆర్ సిహెచ్ శ్రీనివాసరావు, వివిధ పియం శ్రీ పాఠశాలలనుండి స్కౌట్ టీచర్స్ఉన్నారు.





# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మానవతా సేవలు చేయడానికి సహాయ సహకారాలు అందించాలి

**జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి**




భీమవరం బ్యూరో చీఫ్: మార్చి 9, నంది పత్రిక ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మానవతా సేవలను కొనసాగించడానికి మరింత సహాయ సహకారాలు అందించాలి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరుగుతున్న మానవతా సేవలను కొనసాగించటానికి మరింత విస్తరించడానికి నిధులు సేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునివ్వడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఉద్యోగులను మరియు సంబంధిత భాగస్వాములను రెడ్ క్రాస్ నిధుల సేకరణలో స్వచ్ఛందంగా విరాళాలు అందించాలని సూచించారు అన్ని శాఖల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి రెడ్ క్రాస్ కారిక్ కళాభాలలో జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవాలని ఆయన అధికారులు ను కోరారు. అనంతరం జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మార్చి 15 నుండి ఏప్రిల్ 15 వ తేదీ వరకు నెలరోజుల పాటు నిర్వహించనున్న రక్తదానం మహోత్సవ వివరాలు తెలిపే గోడ పత్రికను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమాన్ని చేపట్టిన పాఠశాలలు విద్యాశాఖ ప్రయత్నాలను జాయింట్ కలెక్టర్ అభినందించారు ముఖ్యముగా వేసవి కాలంలో అత్యవసర పరిస్థితుల్లో రోగులకు అవసరమైన రక్తాన్ని అందించడంలో స్వచ్ఛంద రక్తదానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా కె సి హెచ్ అప్పారావు, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు శివ రామ బద్రిరాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. .

# అర్జీల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి





## నేడు పి జి ఆర్ ఎస్ లో 146 దరఖాస్తులు, రెవిన్యూ క్లినిక్ లో 29 స్వీకరణ

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: బ్యూరో చీఫ్ మార్చి 9, నంది పత్రిక** జిల్లా ప్రజలు సమర్పించే అర్జీల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రతి అర్జీని పారదర్శకంగా మరియు న్యాయపూర్వకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు ప్రాంతంలో నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణితో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా బంగారు గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసిరెడ్డి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్ అప్పారావు, ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన అంశమని ఆమె తెలిపారు. ప్రజల నుండి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు. భూమి సంబంధిత సమస్యలు, పింఛన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలు, , సామాజిక భద్రత పథకాలు తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి అర్జీని జాగ్రత్తగా పరిశీలించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పరిష్కరిస్తున్న సందర్భంలో అధికారులు అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, వారు దరఖాస్తు చేసుకున్న అంశాలను ఓర్పుతో విని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను త్వరగా పరిష్కరించడమే అధికారుల బాధ్యత అని ఆమె అన్నారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖ అధికారులు పూర్తిగా పరిశీలించి నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలు పెండింగ్‌లో ఉండకుండా చూసుకోవాలని, పరిష్కార ప్రక్రియలో పారదర్శకత ఉండాలని ఆమె తెలిపారు. ప్రజలు సమర్పించే ప్రతి ఫిర్యాదుపై బాధ్యతగా స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే ప్రజల సమస్యలను పరిష్కరించే సమయంలో శాఖల మధ్య సమన్వయం ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. భూమి వివాదాలు, సంక్షేమ పథకాలు, ఆదాయ ధృవపత్రాలు, పింఛన్లు వంటి అంశాలపై వచ్చిన అర్జీలను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను సమయానికి అందించడం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని ఆమె తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం చూపకూడదని జిల్లా కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులే బాధ్యత వహించాలని అన్నారు.

**కొన్ని ఫిర్యాదులు ఈ విధంగా ఉన్నాయి** పాలకోడేరు మండలం గొల్లలకోడేరు గ్రామానికి చెందిన ఇసుకపాటి భాగ్యం 65 సంవత్సరాలు సరిహద్దు దారి మూసివేసి వెళ్లకుండా అడ్డుకుని దుర్భాషలాడుచున్నారు. న్యాయం చేయాలని కోరారు. ఆకివీడు మండలం కుప్పనపూడి గ్రామానికి చెందిన నంద్యాల గోపాలరావు, యాతం వెంకటలక్ష్మి, సరిహద్దు భూమి వారు చేపల చెరువు తవ్వి ఊట నీరు వెళ్లకుండా బోధిను పూడ్చి వేసినారు ఆ కారణంగా మా పంట భూమి చౌడు భూమిగా మారి పంట నష్టపోతున్నాం న్యాయం చేయాలని కోరారు. కాళ్ల మండలం కాళ్లకూరు గ్రామం కొల్లి సోమేంద్ర కుమార్ సంబంధించి నాట్లు వేసుకున్న భూమిలో ఖాళీగా ఉన్న సరిహద్దు భూమి వారు వేస్ట్ నీరు అంతా మా పొలములోనికి వదిలివేయుచున్నారు. కారణంగా నాట్లు అన్ని చనిపోయి నష్టం జరుగుతుంది న్యాయం జరిగేలా చేయాలని కోరారు.

భీమవరం మండలం వెంప పంచాయితీ శ్రీరాంపురం పెనుమత్స కన్యాకుమారి, కలిదిండి పార్వతి, సంబంధించిన భూమికి రీ సర్వే చేసి సరిహద్దులు మార్కింగ్ చేయగా గుర్తు తెలియని వారు వాటిని పీకి వేసి సరిహద్దులు తెలియకుండా చేశారు, మరల రీసర్వే చేయించి హద్దులు చూపాలని కోరారు.

పెనుగొండ మండలం, సిద్ధాంతం గ్రామానికి చెందిన బిక్కిన సాంబశివరావు వృద్ధుడు తనకు కళ్ళు కనిపించటం లేదని, అద్దె ఇంటిలో నివసిస్తున్నానని, ఆరోగ్యం బాగోలేక ఇబ్బంది పడుచున్నానని, తన ఆర్థిక పరిస్థితి బాగా లేనందున వృధాప్య పించను మాంజూరు చేయాలని కోరారు. వీరవాసరం మండలం, రాయకుదురు గ్రామానికి చెందిన సి హెచ్ మహిమ తన ఇంటి ప్రక్కన నివాసం ఉంటున్న యం.మనోజ్ అనే వ్యక్తి తన ఇంటి సరిహద్దు విషయమై గొడవ చేస్తూ దౌర్జన్యం చేస్తున్నాడు. సర్వే చేయించి కొలతలు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వయో వృద్ధుల ట్రిబునల్ కమిటీ సభ్యులు మేళం దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు..




# పన్ను వసూళ్లతోనే పంచాయతీ అభివృద్ధి



**పోరుమామిళ్ల, మార్చి 9 ( నంది పత్రిక ):**పన్ను వసూళ్లు పెరిగితేనే గ్రామ పంచాయతీ అభివృద్ధి సాధ్యమవుతుందని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య అన్నారు. ప్రజలు చెల్లించాల్సిన పన్నులను తప్పనిసరిగా సమయానికి చెల్లించాలని ఆయన సూచించారు.

సోమవారం పోరుమామిళ్లలో నిర్వహిస్తున్న ఆస్తి పన్ను ప్రత్యేక వసూళ్ల డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడి, పన్నులు చెల్లించాల్సిన అవసరాన్ని వివరించి వారిని చెల్లింపులకు ప్రోత్సహించారు.ఈ సందర్భంగా వెంకట శేషయ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి పన్నులే ప్రధాన ఆదాయం అని తెలిపారు. పంచాయతీ సిబ్బంది జీతభత్యాలు కూడా ఈ ఆదాయంతోనే చెల్లించబడతాయని చెప్పారు.ప్రస్తుతం పోరుమామిళ్ల పంచాయతీలో సుమారు 60 శాతం పన్నులు వసూలయ్యాయని వెల్లడించారు.పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఈ నెల 15వ తేదీ లోపు 100 శాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఇన్‌చార్జ్ ఈఓ ఖాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.

# 22 ఏ తొలగింపు, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కు సంబంధించిన ఉత్తర్వులను దరఖాస్తుదార్లకు అందచేసిన జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్



**కర్నూలు, నంది పత్రిక**.....సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో 22 ఏ తొలగింపు, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కు సంబంధించిన ఉత్తర్వులను జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ దరఖాస్తుదార్లకు అందచేశారు. పత్తికొండ డివిజన్ కు సంబంధించి దేవనకొండ మండలం పొట్లపాడు, తుగ్గలి మండల కేంద్రానికి సంబంధించిన ఏడు మందికి, కర్నూలు డివిజన్లో ఓర్వకల్ మండలం కేతవరం, కర్నూలు రూరల్ మండలానికి సంబంధించిన రుద్రవరం, పూడూరు గ్రామాలకు సంబంధించిన దరఖాస్తుదారులకు 22 ఏ తొలగింపు, వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ కు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను జేసీ అందజేశారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## మహిళలు అన్ని రంగాల్లో రాణించడం హర్షణీయం

### హెచ్ఎం మాలిక్ ఖాన్



**వెలుగోడు, మార్చి 9 నంది పత్రిక:** వెలుగోడు పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా ప్రధాన ఉపాధ్యాయుడు మాలిక్ ఖాన్ నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఎం మాలిక్ ఖాన్, సీనియర్ ఉపాధ్యాయులు మొయినుద్దీన్, రామకృష్ణ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరిచి దేశ ప్రగతిలో భాగస్వాములు కావడం హర్షణీయమని తెలిపారు.అనంతరం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న షాహినాజ్ బేగం, వరలక్ష్మి, హామీదాబి, రమాదేవి, అన్నపూర్ణ, జుబిదాబి, హబీబున్నిసా, మోమీన, షహనాజ్ ఖాతున్, జయశ్రీ, జగదీశ్వరి దేవి, మైమున్, సునీతలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# శక్తి యాప్ పై విద్యార్థులకు అవగాహన



**మహానంది మార్చి 09(నంది పత్రిక):-** ఆపద సమయాలలో శక్తి యాప్ రక్షణ కల్పిస్తుందని నంద్యాల సబ్ డివిజన్ శక్తి టీం పోలీసులు హెడ్ కానిస్టేబుల్ ప్రసాద్,వెంకటేశ్వర్లు,రఫీ, తెలిపారు.సోమవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలాబ్శక్తి యాప్ పై అవగాహన కల్పించారు.అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.తిను బండారాలు ఇచ్చిన తీసుకోరాదన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.బాల్య వివాహాలు,సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు.అనంతరం వన్ స్టాప్ సెంటర్ల ప్రాముఖ్యతను వివరించారు. మహిళ ఉపాధ్యాయులకు శక్తి యాప్ డౌన్లోడ్ చేయించారు.అత్యవసర సమయాలలో శక్తి యాప్ నెంబర్ 7993485111, చైల్డ్ వెల్ఫేర్ నెంబర్ 1098 , సైబర్ క్రైమ్ 1930,ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాల విభజన సాకుతో చిన్న పత్రికలకు అన్యాయం చేయొద్దు

## దేవాదాయ శాఖ ప్రకటనలు ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ఇవ్వాలి

## శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌కు 'చిన్న పత్రికల సంక్షేమ సంఘం' విన్నపం

**అనంతపురం( పుట్టపర్తి) , బ్యూరో చీఫ్ మార్చి 9 నంది పత్రిక** జిల్లాల విభజన సాకుతో చిన్న పత్రికలకు దేవాదాయ శాఖ నుంచి అందే ప్రకటనలను నిలిపివేయడం సరికాదని, దీనివల్ల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది మంది ఎడిటర్ల మనుగడ ప్రశ్నార్థకమవుతోందని అనంతపురం చిన్న పత్రికల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓబులంపల్లి రామక్రిష్ణ ఆవేదన వ్యక్తం చేసారు . సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో నిర్వహించిన 'స్పందన' (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఓబులంపల్లి రామక్రిష్ణ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం నుంచి వచ్చే సాధారణ ప్రకటనలు నిలిచిపోవడంతో చిన్న పత్రికల నిర్వహణ కత్తిమీద సాములా మారిందన్నారు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో దేవాదాయ శాఖ ద్వారా వివిధ దేవాలయాల బ్రహ్మోత్సవాలు, ఉత్సవాలకు ఇచ్చే ప్రకటనలను కూడా నిలిపివేస్తే పత్రికలను మూసివేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కదిరి శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వంటి ప్రముఖ ఆలయాల ప్రకటనలు ఉమ్మడి జిల్లాలోని అన్ని చిన్న పత్రికలకు అందేవి. కానీ, ప్రస్తుతం అధికారులు కేవలం శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పత్రికలకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ఇది సరికాదని పేర్కొన్నారు. భౌగోళికంగా జిల్లాలు విడిపోయినప్పటికీ, భక్తులు మరియు పాఠకులు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా విస్తరించి ఉన్నారని ఆయన గుర్తు చేశారు. "ఇదే ధోరణి కొనసాగితే అనంతపురం జిల్లా పరిధిలోని కసాపురం, గూగుడు, పంపానూరు, పెన్నహోబిలం, గవిమఠం వంటి పుణ్యక్షేత్రాల ప్రకటనలను శ్రీ సత్యసాయి జిల్లా పత్రికలు కోల్పోయే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కూడా ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన ప్రకటనలు ఇచ్చే వెసులుబాటు ఉందని, చిన్న పత్రికల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని దేవాదాయ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్‌ను కోరారు. చిన్న పత్రికల సమస్యలను సావధానంగా విన్న కలెక్టర్, ఈ విషయంపై సానుకూలంగా స్పందించారని రామక్రిష్ణ తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి, చిన్న పత్రికల మనుగడకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.



# జమిలి ఎన్నికల వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గుతుంది: ఎంకే స్టాలిన్

వన్ నేషన్ వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలు) వల్ల రాష్ట్ర ఎన్నికల ప్రాధాన్యత తగ్గిపోతుందని, కేంద్ర ప్రభుత్వం చేతుల్లోకి అధికారాలన్నీ వెళతాయని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మండిపడ్డారు. జమిలి ఎన్నికల విధానంపై ఆయన స్పందిస్తూ, ఈ విధానం దేశానికి ఒక పరిష్కారం చూపిస్తుందేమో కానీ, అసలు సమస్య కంటే దారుణమైన పరిణామాలకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. లోక్ సభకు, రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపడమంటే భారతదేశ సమాఖ్య నిర్మాణం, ప్రజాస్వామ్య వైవిధ్యం దెబ్బతింటుందని అన్నారు.

# కల్లూరు చౌడేశ్వరి దేవి ఆలయంలో స్వచ్ఛ టెంపుల్ కార్యక్రమం....



**కర్నూలు నంది పత్రిక....** కల్లూరు చౌడేశ్వరి ఆలయంలో స్వచ్ఛ టెంపుల్ కార్యక్రమం రైతుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వెంకటరమణ మాట్లాడుతూ ఉగాది ఉత్సవాలలో భాగంగా ప్రతి సంవత్సరం ఘనంగా పండుగను నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాలలో దేవాలయం చుట్టూ ఎడ్లబండ్లను తిప్పుతారు. కారణం రైతులు సుఖ సంతోషాలతో మంచి పంటల దిగుబడి రావాలని ఈ విధంగా మొక్కలు అమ్మవారికి తీర్చుకుంటారు. ఈ ఆనవాయితీ పూర్వం కొన్ని సంవత్సరాల నుంచి రైతులు పాటిస్తున్నారు. అంతేకాకుండా గ్రామంలో అమ్మవారి విగ్రహమును అంగరంగ వైభవంగా తిప్పుతామన్నారు. ఈ విధంగా పండుగను మూడు రోజులపాటు మంచి పండుగ వాతావరణం లో ప్రజలంతా జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరప్ప, రామకృష్ణ, మద్దిలేటి యాదవ్, లక్ష్మి రెడ్డి మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**బీమవరం బ్యూరో చీఫ్ మార్చి 9 నంది పత్రిక** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా జిల్లా అధికారులు సోమవారం కలెక్టరేట్ చాంబర్లో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి పుష్పగుచ్ఛం అందించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ అధికారులు ఉద్యోగ నిర్వహణతో పాటు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా లన్నారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలను సమర్ధవంతంగా అమలు చేసి వారి అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉష రాణి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఎస్.వి. అరుణకుమారి, జిల్లా కార్మిక శాఖ అధికారి ఆకన లక్ష్మి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పుష్ప లత, జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్.సరోజ, ఐసిడిఎస్ పిడి డి.లక్ష్మి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ కీర్తి కిరణ్, మెప్మా పీడీ హెప్సిబా, తదితరులు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.



# ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

# ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా– ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శు ద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

## చమురు ధరలతో మార్కెట్ల కుదేలు

### రూపాయి విలువ పడడంతె దేశీయ మార్కెట్లపై ప్రభావం

పశ్చిమాసియాలోని ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లలో చమురు ధరలు భగ్గుమంటున్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర వంద డాలర్లు దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు దిగుమతిదారు అయిన భారత్‌పై తీవ్ర ప్రభావం పడుతుందనే అంచనాలు మదుపర్లను కలవరపెడుతున్నాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లు తీవ్ర ఒత్తిడిలో ఉండడం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి భారీగా పతనమవడం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావం చూపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ భారీ నష్టాల్లో కదలాడుతున్నాయి. గత సెషన్ ముగింపు (78,918)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 2000 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరింత పతనమైంది. మరో ఆరు వందల పాయింట్లు కిందకు వెళ్లింది. చాలా రోజుల తర్వాత సెన్సెక్స్ 70,000 పాయింట్ల దిగువకు పడిపోయింది. ప్రస్తుతం ఉదయం 10:00 గంటల సమయంలో సెన్సెక్స్ 2037 పాయింట్ల నష్టంతో 76,881 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా భారీగా నష్టపోయింది. 2.5 శాతానికి పైగా పడిపోయింది. ప్రస్తుతం 624 పాయింట్ల నష్టంతో 23,826 వద్ద కదలాడుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో ఎమ్‌సీఎక్స్ ఇండియా, కోల్ ఇండియా మొదలైన షేర్లు మాత్రమే స్వల్ప లాభాల్లో ఉన్నాయి . ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, యూనో మిండా, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బీఐ, హిందుస్థాన్ పెట్రో మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1587 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 2280 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.32గా ఉంది.

## పరీక్షలకు హాజరయ్యే పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**ములుగు జిల్లా బ్యూరో మార్చి 9 ( నంది పత్రిక )** ములుగు జిల్లా వాజేడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారంలో 2025–26 విద్యా సంవత్సరంలో 10 వ తరగతి పరీక్షలకు హాజరు అవుతున్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని, డిజిటల్ ప్యానెల్ స్క్రీన్ ద్వారా సోమవారం వీక్షింపజేయడం జరిగింది. ఈ నెల 14 వ తేదీ నుండి జరుగనున్న పదవతరగతి విద్యార్థులు పరీక్షలను సమర్థ వంతంగా రాయుటకు ఎక్కువ మార్కులు సాధించుటకు అనుసరించదగిన పద్ధతులు పాటించవలసిన విధానాలను, సోదాహరణంగా వివరించడం జరిగింది. పాఠశాల విద్యాశాఖ సెక్రటరీ డాక్టర్ యోగిత రాణ పదవ తరగతి విద్యార్థులతో టీ సాట్ ద్వారా ముఖాముఖి అవుతున్న కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం విద్యార్థులతో కలిసి వీక్షిస్తున్న, మండల విద్యాశాఖ అధికారి టి. వెంకటేశ్వరరావుకూడ టి సాట్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా, నిద్రలేమికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటూ పరీక్షలు రాయాలని సబ్జెక్టులకు సంబంధించిన విషయాలపై భయాందోళనలకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి అధిక మార్కులు సాధించాలని రాష్ట్ర అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు,ఆంగ్ల ఉపాధ్యాయుడు చల్లగురుగుల మల్లయ్య, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బొగ్గం కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.





## ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

## శ్రీ దుర్గా ఆగ్రో ఇండస్ట్రీస్ ఆస్తులపై ప్రభుత్వం వేలం నోటీసులు

### మంగపేట తహసీల్దార్ తోట రవీందర్



**ములుగు జిల్లా బ్యూరో మార్చి 9 ( నంది పత్రిక )** ములుగు జిల్లా మంగపేట మండలంలోని నర్సాపురం బోరు గ్రామానికి చెందిన ఎం/ఎస్ శ్రీ దుర్గా ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సాగి సూర్యనారాయణ రాజు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో సంబంధిత ఆస్తులపై వేలం ప్రక్రియ చేపట్టనున్నట్లు మంగపేట తహసీల్దార్ తోట రవీందర్ తెలిపారు. తెలంగాణ రెవెన్యూ రికవరీ చట్టం, 1864 (యాక్ట్ ×× అఫ్ 1864) ప్రకారం సంబంధిత బకాయిల వసూళ్ల కోసం ముందస్తుగా నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్ణీత గడువులో బకాయిలు చెల్లించకపోవడంతో ఆస్తులను జప్తు చేయడం జరిగినదని ఆయన వెల్లడించారు. ఈ నేపథ్యంలో చట్టంలోని సెక్షన్ 36 ప్రకారం ఫారం7 (నోటీసు అఫ్ సెల్ అఫ్ ప్రాపర్టీస్ ) ద్వారా ఆస్తుల విక్రయ ప్రకటన జారీ చేయబడినట్లు తెలిపారు. ఈ ప్రకారం ములుగు జిల్లా మంగపేట మండలం పరిధిలోని నర్సాపురం బోరు గ్రామంలో సాగి సూర్యనారాయణ రాజు పేరిట ఉన్న సర్వే నంబర్లు 216, 217, 218 లో విస్తరించి ఉన్న సుమారు 3 ఎకరాలు 08 గుంటల భూమితో పాటు అందులో ఉన్న రైస్ మిల్ భవనాలు మరియు అనుబంధ నిర్మాణాలు ప్రభుత్వ బకాయిల వసూళ్ల నిమిత్తం బహిరంగ వేలం ద్వారావిక్రయించబడనున్నాయి. సంబంధిత బకాయిలను వేలం తేదీ అయిన 10–04–2026 కు ముందు రోజు సాయంత్రం 5.00 గంటలలోపు మంగపేట తహసీల్దార్ కార్యాలయంలో నగదు రూపంలో చెల్లించిన పక్షంలో వేలం ప్రక్రియ నిలిపివేయబడుతుందని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన ఆసక్తి గల వ్యక్తులు 10–04–2026 శనివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు మంగపేట తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో షెడ్యూల్డ్ నిబంధనల ప్రకారం నిర్వహించబడే బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని తెలిపారు. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలు తహసీల్దార్ కార్యాలయం, మంగపేట వద్ద అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ తోట రవీందర్ విజ్ఞప్తి చేశారు.

## పంట నమోదు వివరాలు సరిచూసుకోండి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మార్చి 9 :** రైతులు అంట నమోదుకు సంబంధించిన వివరాలు సరిచూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రవి సీజన్ కు సంబంధించి బండి ఆత్మకూరు మండలంలో 15740 మంది రైతులు 36,303ఎకరాల్లో పంటల సాగుకు సంబంధించి ఈ పంట నమోదు చేయడం జరిగిందని అన్నారు ఈ కోడూరు రైతు సేవ కేంద్రంలో ప్రదర్శించిన ఈ పంట ముసాయిదా జాబితాను పరిశీలించిన మాట్లాడుతూ ఈ పంట ముసాయిదా జాబితా త నికి నిమిత్తం మండలంలో అన్ని రైతు సేవా కేంద్రాలలో ఈనెల 14 తేదీ వరకు ప్రచురించనున్నట్లు తెలిపారు.రైతులు జాబితాను పరిశీలించి రైతు పేరు విస్తీర్ణం, పంట నీటి వసతి, ఇతర ఏమైనా పొరపాట్లు ఉంటే, గ్రీవెన్స్ రూపంలో అర్జీ అందజేసి రైతు సేవ కేంద్రం సిబ్బందికి తెలియజేసి సరిచూసుకోవాలని తెలిపారు. రైతులకు ఇచ్చే చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చేర్పులు మార్పులు తర్వాత ఈ నెల 15వ తేదీన ప్రచురించే తుది జాబితాలో ఎటువంటి సవరణలు చేయబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది శ్రీనివాసరెడ్డి పలు రైతులు పాల్గొన్నారు.

## జాబ్ డ్రైవ్ లో 24 మంది విద్యార్థులు ఎంపిక




**బనగానపల్లె మార్చి 9నందిపత్రిక** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సోమవారం జరిగిన జాబ్ డ్రైవ్ విజయవంతమైనదని 24 మంది విద్యార్థులు వివిధ కంపెనీలాకు ఎంపికై నియామక పత్రాలు అందుకున్నారని. ప్రిన్సిపాల్ యస్. లలిత తెలిపారు. జేకేసీ అద్వర్యం లో నిర్వహించిన కార్యక్రమం లో మూడు ప్రధాన కంపెనీలు పాల్గొన్నాయని, వీటిలో యమహా కంపెనీకి 7మంది, ఈ ఎం ఎస్ గ్రూస్ అఫ్ కంపెనీస్ కి 14 మంది, మరియు పే టి ఎం కంపెనీకి 3 విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. ఈ జాబ్ డ్రైవ్ లో 62 మంది నిరుద్యోగ యువకులు హాజరయ్యారని ప్రిన్సిపాల్ తెలిపారు.

## మహానంది క్షేత్రంలో వైభవంగా స్వామివారి పల్లకి సేవ



**మహానంది మార్చి 09(నంది పత్రిక):–** మహానంది క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారికి వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు. సోమవారం సందర్భంగా ఈవో ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు,అర్చకులు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాకారంలో మేళా తాళాల నడుమ వైభవంగా పల్లకి సేవ నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి సేవలో తరించారు.

## మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఆకతాయికి 4 రోజులు జైలు శిక్ష

**మహానంది మార్చి 09 (నంది పత్రిక):–** మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఆకతాయికి న్యాయమూర్తి 4 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఎస్ ఐ ఎన్.రామ్మోహన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన అద్దంకి వెంకటేశ్వర్లు (27) అనే వ్యక్తి మద్యం సేవించి గ్రామంలోని దారిలో వెళ్లే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ,మరియు గ్రామ సచివాలయం వద్ద కూడా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించడం పట్ల కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.సోమవారం నంద్యాల సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా అతనికి నాలుగు రోజులు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు.



# ఇండస్ట్రీలకు అనుగుణంగా నైపుణ్యాలు.





## 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఐటీఐలో ఆధునిక కోర్సులు.

### మంత్రి డాక్టర్. వివేక్ వెంకటస్వామి.

తెలంగాణ ప్రభుత్వ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా మల్లేపల్లి ప్రభుత్వ ఐటీఐలోని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)లో నూతన స్వల్పకాలిక కోర్సులను రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎన్‌సీ మెషిన్ ఆపరేషన్, రోబోటిక్స్, ఈవీ టెక్నాలజీ, 2డి మరియు 3డి ప్రొడక్ట్ డిజైనింగ్ వంటి ఆధునిక కోర్సులను ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. యువతకు ఆధునిక నైపుణ్యాలు పెంచి ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఉపాధి మరియు శిక్షణ శాఖ డైరెక్టర్ కాంతి వెస్లీ, అధికారులు, ట్రైనర్లు పాల్గొన్నారు. ఏటీసీ , ఐటీఐ విద్యార్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందన్నారు. ఈ ప్రణాళికలో తీసుకున్న నిర్ణయాలను దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు కలిగిన యువత అందుబాటులో లేరని అనేక పరిశ్రమలు చెబుతున్నాయని, అందుకే ఇండస్ట్రీలకు అవసరమైన స్కిల్ సెట్స్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఏటీసీలు, ఐటీఐలు భవిష్యత్ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో కూడిన శిక్షణ పొందిన నిపుణులను తయారు చేస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. నేటి ప్రపంచంలో ఒక్క నైపుణ్యం సరిపోదని, యువత మల్టీ స్కిల్డ్ ఉంటేనే అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. ఏటీసీల నుంచి బయటకు వచ్చే ప్రతి విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పించేలా శిక్షణా విధానం ఉండాలని ప్రిన్సిపాల్స్‌కు సూచిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచంతో పోలిస్తే వ్యవసాయ రంగంలో మన ఉత్పాదకత తక్కువగా ఉన్నందున అగ్రి అలైడ్ సెక్టార్‌లో నైపుణ్యాలను పెంచే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. జీనోమ్ వ్యాలీ ప్రాంతంలోని పరిశ్రమల అవసరాలను దృష్టిలో పెట్టుకొని అక్కడి పరిశ్రమలకు అవసరమైన కోర్సులను కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. విద్యార్థులు జీవితంలో విజయాన్ని సాధించాలంటే క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి ఉండాలని, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా టామ్‌కామ్ ద్వారా విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా శిక్షణ అందిస్తున్నామని, విదేశాల్లో మెరుగైన వేతనాలతో మంచి అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఏటీసీల నుంచి ఇప్పటికే పలువురు విద్యార్థులు ఉద్యోగాల్లో చేరుతున్నారని, భవిష్యత్తులో జిల్లాల వారీగా జాబ్ మేళాలు కూడా నిర్వహించనున్నట్లు మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.

# పౌష్టికాహారంతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చు



**మహానంది మార్చి 09 (నంది పత్రిక): –** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని డాక్టర్ వేణు కార్తికేయ పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ప్రతి నెల తప్పనిసరిగా రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించడం ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ అమీనాభి, సూపర్వైజర్ గిడ్డమ్మ, ఎం ఎల్ హెచ్ పి మల్లీశ్వరి, సింధూర, స్టాఫ్ నర్స్ జోస్మిన్నా, ల్యాబ్ టెక్నీషియన్ సికిందర్ , ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# నిరుపేదలకు న్యాయం చేయండి



**మహానంది మార్చి 09 (నంది పత్రిక):–** మహానంది మండలం గాజులపల్లెలో సుమారు 83 మంది డప్పు, చర్మ కారుల పింఛన్‌దారులకు నోటీసులు ఇవ్వడం దారుణమని ఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు దర్గయ్య, రాష్ట్ర నాయకుడు కోలా కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులతో కలిసి సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఏవో శ్రీనివాసరెడ్డిని కలిసి సమస్యపై చర్చించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు తక్షణమే న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటసుబ్బయ్య, నరసింహ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక నైపుణ్యాలను యువత పెంపొందించుకోవాలి.

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.



మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా యువతలో ఆధునిక నైపుణ్యాలు పెంపొందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం ములుగు రోడ్డు లోని ప్రభుత్వ ఐటిఐ వరంగల్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో ఐటిఐ లలో ఆరు అధునాతన కోర్సుల ఉచిత శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ యువతి యువకులకు ఆధునిక నైపుణ్యాలను పెంపొందించి మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. డిగ్రీలు ఉంటే సరిపోదని ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు ఉంటేనే ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలబడగలరని అన్నారు. ఐటిఐ లలో నూతనంగా తీసుకువచ్చిన అధునాతన కోర్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎం. చందర్ మాట్లాడుతూ అధునాతన కోర్సులలో ఉచిత శిక్షణ కోసం ఆసక్తి కలిగిన అభ్యర్థులు ములుగు రోడ్ లో ఉన్న ప్రభుత్వ ఐటిఐ వరంగల్ కార్యాలయంలో నేరుగా సంప్రదించి పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఐటిఐ ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, హనుమకొండ ఐటిఐ ప్రిన్సిపల్ సక్రు, ఆయా కార్యాలయాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు నివారించేందుకు రోడ్డుకు ఇరువైపులా సైడ్ లైనర్లు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్.

ప్రధాన రహదారులపై ప్రమాదాలు నివారించేందుకు రోడ్డుకు ఇరువైపులా సైడ్ లైనర్లను ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.

సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ రోడ్డు భద్రత కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ** కాల పరిమితి ముగిసిన వాహనాలపై సత్వరమే చర్యలు చేపట్టాలని అన్నారు. చిన్న చిన్న నిర్లక్ష్యం, తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలు సంభవించడం జరుగుతున్నాయని అన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అనే విషయాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న పొదలను తొలగించాలని అదేవిధంగా జాతీయ రహదారి ఇరువైపులా సైడ్ లైనర్ రాత్రిపూట కూడా స్పష్టంగా కనిపించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు హనుమకొండ జిల్లాలో 60 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగిందని తెలిపారు. చిన్నచిన్న ఏర్పాట్లు చేయడం ద్వారా ప్రమాదాలు నివారించవచ్చునని అభిప్రాయపడ్డారు. గుండ్ల సింగారం పెంచికలపేట, మడికొండ – ధర్మసాగర్, అక్కంపేట– దుర్గంపేట ముప్పారం– రాంపూర్ ఫాతిమా జంక్షన్– ములుగు రోడ్డు, వడ్డేపల్లి చర్చ్ రోడ్డు – ఉనికి చర్ల, మున్నగుచోట్ల రోడ్ల మరమ్మతుతోపాటు రహదారికి ఇరువైపులా సైడ్ లైనర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రధాన కూడలి వద్ద లైటింగ్ ఏర్పడుతోపాటు స్టాపులైనర్లు ఏర్పాటు చేయడం జరిగింది కలెక్టర్ తెలిపారు. నేషనల్ హైవేపై ప్రమాదం సంభవించింది అంబులెన్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. నేషనల్ హైవే రోడ్డుకు ఉన్న అప్రోచ్ లైన్ అభివృద్ధి చేయడం ద్వారా కూడా ప్రమాదాలు నివారించవచ్చునని అన్నారు. తద్వారా నిర్మాణం అవుతున్న హసన్పర్తి –కరీంనగర్ రోడ్, హైదరాబాద్– హనుమకొండ రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, డివైడర్ ల వద్ద లైటింగ్ తో పాటు ప్రధాన కూడలి వద్ద స్టాపింగ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. 15 సంవత్సరాలు కాలం చెల్లిన వాహనాలపై చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు ప్రధాన రహదారులపై లైటింగ్ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామీణ ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలు అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాల సంభవించడం జరుగుతుందని, వాటిని నివారించేందుకు స్వచ్ఛంద సంస్థలతో పాటు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న పాఠశాలల యాజమాన్యం విద్యార్థులను ఒకేసారిగా తరలించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కాలేజీ విద్యార్థులు తోపాటు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు తప్పకుండా రోడ్డుపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి, అడిషనల్ డిసిపి ప్రభాకర్ రావు, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, రవాణా శాఖ ఉప కమిషనర్ సురేష్ రెడ్డి, సిటీ ప్లానార్ రవీందర్ రాడేకర్ తదితరులు పాల్గొన్నారు




# జీడబ్ల్యుఎంసి అధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జీ డబ్ల్యు ఎం సి ఆధ్వర్యం లో హన్మకొండ లోని కాళోజీ కళాక్షేత్రం లో నిర్వహించిన వేడుకలు అట్టహాసం గా జరుగాయి. ఈ వేడుకలకు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నీలిమదంపతులు, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి లు ముఖ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జీ డబ్ల్యు ఎం సి స్వచ్ఛ బ్రాండ్ అంబాసిడర్ "రచ్చ" రవి పాల్గొని తన మాటలతో మిమిక్రీ తో శానిటేషన్ సంబంధ తడి పొడి చెత్త ను వేరుగా అందించడం డ్రైన్ లలో చెత్త ను వేయకుండా ఉండడం తదితర అంశాలను తన దైన కామెడీ తో ఆహుతులను అలరిస్తూ ఆలోచింపజేసే విధం గా ప్రదర్శన నిర్వహించారు. మహిళా గొప్పదనాన్ని తెలియజేస్తూ "నీ రుణం తీరేది ఎట్లా?" అనే పుస్తకాన్ని రచించి మాతృదినోత్సవం (మే 10)న ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భం గా షీ టీమ్ వారు రూపొందించిన షార్ట్ ఫిలిం ను ప్రదర్శించి మహిళల పై వేధింపులకు పాల్పడితే తమకు సమాచారం అందజేయాలని షీ టీమ్ ఇన్స్పెక్టర్ సుజాత తెలిపారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఉద్యోగులు సిబ్బందిని అతిథులు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమ ప్రాంబోత్సవానికి ముందు అతిథులు కళాక్షేత్రం ఆవరణ లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. అంగన్వాడీ టీచర్ లు, మహిళా కార్పొరేటర్ లు వివిధ జానపద గీతాలకు లయబద్దంగా నృత్యాలు చేసి కార్యక్రమాన్ని మరింత హుషారుగా మార్చారు. ఈ కార్యక్రమం లో పలువురు మహిళా కార్పొరేటర్ లు, మహిళా అధికారుణులు మెప్మా కు చెందిన ఎస్ హెచ్ జీ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష నిర్వహించిన

### కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ఏడు గంటల ప్రయాణం తర్వాత తిరిగొచ్చిన ఇండిగో విమానం

ఢిల్లీ నుంచి మాంచెస్టర్ బయలుదేరిన ఇండిగో విమానం పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అర్ధాంతరంగా వెనక్కి తిరిగింది. సుమారు 7 గంటల పాటు ప్రయాణించిన తర్వాత, మధ్యప్రాచ్యంలో హఠాత్తుగా విధించిన గగనతల ఆంక్షలతో విమానాన్ని తిరిగి ఢిల్లీకి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, సోమవారం ఉదయం ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఇండిగోకు చెందిన 6ఈ33 విమానం (నార్స్ ఎయిర్‌లైన్స్) మాంచెస్టర్‌కు బయలుదేరింది. ఫిబ్రవరి 26 తర్వాత ఈ మార్గంలో ఇదే తొలి విమాన సర్వీసు కావడం గమనార్హం. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా ఈ విమానం ఇప్పటికే సంఘర్షణ ప్రాంతాలను తప్పించుకుంటూ, ఎక్కువ దూరం ఉండే దక్షిణ మార్గంలో (ఆఫ్రికా మీదుగా) ప్రయాణిస్తోంది. అయినప్పటికీ, ఇథియోపియా–ఎరిత్రియా సరిహద్దు గగనతలంలోకి ప్రవేశించాక, చివరి నిమిషంలో విధించిన ఆంక్షలతో విమానం యూ–టర్న్ తీసుకుంది. ఈ ఘటనపై ఇండిగో సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. "మధ్యప్రాచ్యంలో మారుతున్న పరిస్థితుల వల్ల మా విమానాలను సుదూర మార్గాల్లో లేదా ఇతర ప్రాంతాలకు మళ్లించాల్సి వస్తోంది. చివరి నిమిషంలో విధించిన గగనతల ఆంక్షల కారణంగానే ఢిల్లీ–మాంచెస్టర్ విమానం వెనక్కి వస్తోంది.

# వంశీ రెడ్డి ఫౌండేషన్ కృషి అభినందనీయం.

ప్రభుత్వ విద్యకు అండగా ఉంటామని వంశీ రెడ్డి ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషంగా ఉందని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ రవి అన్నారు. మడికొండలోని తెలంగాణ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జ్యోతి అధ్యక్షతన టెన్త్ విద్యార్థిని విద్యార్థులకు వార్షిక పరీక్షల కోసం కావాల్సిన 50 వేల రూపాయల విలువగల పరీక్ష కిట్లను అలాగే బాలికల ఆశ్రమ పాఠశాల టెన్త్ విద్యార్థినిలకు మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో మెరిట్ సాధించిన విద్యార్థినుల కోసం టెన్త్ విద్యార్థులకు 30 వేలు, జూనియర్స్ కలశాల విద్యార్థినులకు 30 వేల రూపాయల నగదు ప్రోత్సాహాన్ని ఫౌండేషన్ డైరెక్టర్ కంచరకుంట్ల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన అడిషనల్ కలెక్టర్ రవి చేతుల మీదుగా విద్యాసంస్థ ఇంచార్జి ప్రిన్సిపాల్ జ్యోతికి అందజేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ ఎన్ రవి మాట్లాడుతూ.. కార్పొరేట్ విద్యాను తలదన్నుతూ గురుకుల విద్యాలయాలు ఐఐటీ, ఎన్ఐటి, మెడిసిన్ లాంటి ఎన్నో పరీక్షల్లో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ జాతీయ స్థాయిలో తెలంగాణ గురుకులాలను నిలపడం అభినందనీయం అన్నారు. క్యాడ్రెంట్ అనే ఐటీ కంపెనీని తన పుట్టిన గడ్డ కోసం స్థాపించిన సీఈఓ కంచరకుంట్ల వంశీ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. వారి బాల్యం నుంచి వారు ఎదిగిన తీరు అభినందనీయం అని అదనపు కలెక్టర్ అన్నారు. వంశీ ఫౌండేషన్ లాంటి స్వచ్ఛంద సంస్థలు సమాజం కోసం, ప్రభుత్వ విద్యా కోసం ముందుకు రావడం అభినందనీయం అన్నారు. రాబోయే రోజుల్లో వారు సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. మురళీధర్ రెడ్డి లాంటి సామాజిక స్పృహ ఉన్న వ్యక్తులు సమాజంలో మంచి విషయమని అదనపు కలెక్టర్ కొనియాడారు.

# బిచ్చానాయక్ తండాలో నిధుల గోల్ మాల్.

**తప్పుడు లెక్కలు సమర్పించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి.**

**సర్పంచ్ తో అసభ్యకరంగా మాట్లాడుతూ అవమానించడం అమానుషం.**


**పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు సర్పంచ్ ఫిర్యాదు.**

కేసముద్రం, మార్చి 09(నంది పత్రిక): ప్రజాస్వామ్యంలో ప్రజల మద్దతుతో బిచ్చానాయక్ తండ గ్రామ సర్పంచిగా ఎన్నికైన వాంకుడోత్ రవినాయక్ ను గ్రామ పంచాయతీ కార్యదర్శి అవమానిస్తూ, నిధుల విషయంలో ఏక సందర్భంగా మాట్లాడుతూ అవమానించిన విషయాన్ని ఎంపీడీవో క్రాంతి కు సోమవారం బిచ్చా నాయక్ తండ గ్రామ సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ పవార్ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో క్రాంతి కు వార్డు మెంబర్ లతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవి నాయక్ మాట్లాడుతూ బిచ్చ నాయక్ తండ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇస్సంపల్లి నాగార్జున గత మూడు నెలలుగా గ్రామంలో నూతనంగా చేసిన అభివృద్ధి పనులకు పంచాయతీరాజ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈకు జీపీ తీర్మానం ఇవ్వడంలేదని, గత రెండేళ్లపాటు ప్రత్యేకాధికారుల పాలన సమయంలో సుమారు రూ. 8లక్షల 70 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు తప్పుడు లెక్కలను చూపి, ప్రస్తుతం జీపీలో ఉన్న నిధులను కాజేయాలని చూస్తున్నాడని, ఇందుకోసం నిధులు డ్రా చేసుకునేందుకు సర్పంచ్ గా సంతకం కావాలని అడగగా నేను ఈ లెక్కల వివరాలు చెప్పాలని కోరడంతో వాటి వివరాలు తెలుపడంలేదు. గ్రామంలో వసూలు చేసిన ఇంటి పన్నులను తన సొంతానికి వాడుకొని జీపీ ఖాతాలో జమ చేయలేదు. అంతేకాకుండా గ్రామ ప్రథమ పౌరుడినైన నన్ను సర్పంచ్ అని చూడకుండా నాతో అమర్యాదగా మాట్లాడాడు. దీనికి సంబంధించిన వాయిస్ రికార్డు కూడా తమ మొబైల్లో రికార్డు అయింది. దీన్ని ఎంపీడీఓకు వాట్సాప్ ద్వారా పంపినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలో 99 రోజుల ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సమాచారం పంచాయతీ కార్యదర్శి ఇవ్వకుండా జీపీ మల్టిపర్పస్ వర్కర్ తో సమాచారాన్ని తనకు అందించి అవమానించారని, ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని ఫోన్ చేసి అడగగా 'నా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటా, నీకు చెప్పాల్సిన అవసరం లేదు, నువ్వు ఎవడివి నాకు చెప్పడానికి, పై అధికారులకు ఫిర్యాదు చేసుకుంటే చేసుకో, నీకు భయపడాల్సిన అవసరం లేదు' అంటూ దురుసుగా మాట్లాడారని, కావున గ్రామంలో ప్రత్యేకాధికారి పాలనలో ఇట్టి పంచాయతీ కార్యదర్శి చేపట్టిన పనులపై ఆడిటింగ్ నిర్వహించాలని, అలాగే దురుసు ప్రవర్తన కలిగిన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను వేడుకున్నారు.



# తర్జుమాలే ఉద్యమంగా!

జీవితాదర్శం అంటే శాంతి అని శ్రీని సంవత్సరాల క్రితమే డిస్కవర్ చేశాడు. చదువు వినా మరో మార్గం లేదనీ తెలుసుకున్నాడు. చలం 'యోగ్యతాపత్రం' పరిచిన వెలుతురు దారిలో నడక మొదలెట్టాడు. చలం తన చేతికి యిచ్చిన 'గీతాంజలి'ని శ్రద్ధగా చదువుకున్నాడు. గురుదేవుని నుంచి గురజాడ దాకా ప్రయాణం ఒక ఉద్వేగంతో మొదలయింది. కన్యాశుల్కం నుంచి కారల్ మార్క్స్ దాకా కాలి నడక. టాల్‌స్టాయ్ 'ఆనా కెరినినా' ఒక కుదుపు కుదిపింది. సెర్వాంటిస్ 'డాన్ కిహోటే' అల్లకల్లోలం చేసింది. చెహోవ్ పిలిచాడు. గోగోల్ కన్నీళ్ళతో కబుర్లు చెప్పాడు. అటు ఉత్తేజపరిచిన భారతీయ సాహిత్యం, ఇటు సప్తసముద్రాలూ దాటించిన ఇంగ్లీషు లిటరేచర్ జ్ఞానానికి ద్వారాలను బార్లా తెరిచాయి. రాయాల్సిన సమయం ఆసన్నమైందని చిన్న వయసులోనే తెలిసొచ్చింది. ముక్తవరం పార్థసారథి మొదటి కథ 'స్వయంకృతాపరాధం' ప్త్రశీనశీలో గోల్కొండ పత్రికలో వచ్చింది. నాటి నుంచి ప్త్రటప్త్రట సంవత్సరం దాకా ఆయన రాస్తూనే వున్నారు. రిజర్వ్ బ్యాంక్ ఉద్యోగం చేస్తూ, ఇద్దరు కొడుకుల్ని చదివిస్తూ, భార్య వసంతతో కలిసి కుటుంబ బాధ్యత మోస్తూ అరవై సంవత్సరాలు రాస్తూ, అనువాదాలు చేస్తూ వుండడం ఒక అరుదైన ఫీట్. పది నవలలు రాశారు. ఆయన మాగ్నం ఓపస్ 'శూన్యం'. పార్థసారథికి బాగా నచ్చిన నవల కూడా అదే. బతుకులోని వేదననీ, విషాదాన్నీ, కన్నీటినీ, ఓటమినీ దిగులు అక్షరాలుగా మన ముందు పరవడంలో స్పెషలిస్టు. ఆయన 'రంగుల వల' నాకు చాలా ఇష్టమైన నవల అన్నారు డాక్టర్ జంపాల చౌదరి. "నా 'రంగుల వల' థీమ్ ఫ్యామిలీ, అన్‌హేపీనెస్... అది నా పర్మినెంట్ థీమ్" అన్నారు ముక్తవరం. చలం అప్పుడెప్పుడో వరవరరావుకి రాసిన వుత్తరంలో, వీలైతే పార్థసారథి అనే కుర్రాణ్ణి కలవరాదూ అని కోరారు. 'శూన్యం' నవలకి రాసిన ముందుమాటలో "పార్థసారథి నాకు చలం యిచ్చిన మిత్రుడు" అన్నారు వరవరరావు. ముక్తవరం చనిపోయారని తెలిశాక, వరవరరావు రాసిన వ్యాసంలో, "ఆయన పుస్తకాల చదువు దాహం, ఆ చదివింది నలుగురికీ చెప్పాలనీ, రాయాలనీ వెంటాడిన తపన, ఆయన దగ్గరికి ఎప్పుడూ పోవాలనే స్నేహాన్ని నిలబెట్టింది," అన్నారు. 'కించిద్విషాదం', 'మనసులోని చలి', 'పర్‌ఫెక్ట్‌త్రుఎ', 'నువ్వూ నేనూ చిన్నారావు' ముక్తవరం రాసిన మంచి నవలలు. మానసిక సంఘర్షణ అనే అంతర్లోకపు కల్లోలానికి అక్షరరూపం ఇవ్వడం చేతనైనవాడు. ధూళి ఆకాశానికి ఎగిరినా విలువ పెరగదు. జ్ఞానం లేని యాత్రికుడు రెక్కలు లేని పక్షి అని తొలినాళ్ళలోనే గ్రహించిన పార్థసారథి కథలు 'మిణుగురులు' చదివి తీరాలి. నవలలూ కథలే కాకుండా, ప్రపంచ సాహిత్యంలో బాగా నచ్చిన వాటినీ, అందరూ చదవాల్సిన వాటినీ తెలుగులోకి తెచ్చారు ఒక కఠోరమైన క్రమశిక్షణతో! అంతర్జాతీయ రచనల్లో అత్యుత్తమ కథగా తరతరాల పాఠకుల ప్రశంసలు అందుకున్న టాల్‌స్టాయ్ 'డెత్ ఆఫ్ ఇవాన్ ఇలిచ్'ని 'మరణోపనిషత్' పేరుతో తర్జుమా చేశారు. 'వార్ అండ్ పీస్' కంటే 'ఆనా కెరినినా' అంటే ఆయనకి ప్రేమ. "రచయితలందరూ నోబెల్ ప్రైజ్ అందుకోవడమే ఒక శిఖరారోహణ అనుకుంటారు. నోబెల్ ప్రైజ్ అందుకోలేనంత మహానుభావుడు టాల్‌స్టాయ్," అన్నారు ముక్తవరం. మన చిటికెన వేలు పట్టుకుని సాహిత్య లోకవిహారానికి తీసుకువెళ్ళే కరుణ నిండిన తండ్రి ముక్తవరం పార్థసారథి. సూటిగా, గుచ్చుకునేలా మాట్లాడతాడు. మనల్ని షాక్ చెయ్యడానికో, ఎంటర్‌టైన్ చెయ్యడానికో నవ్వించడానికో ప్రయత్నించడు అసలు. ఒక పూట గనక ఆయనతో గడిపితే, మనం ఇంకా పెరటి బావిలోనే వున్నామనీ, ఒక మహాసముద్రాన్ని మిస్సయ్యామనీ ఇట్టే తెలిసొస్తుంది. అయ్యో, ముక్తవరం పార్థసారథి చనిపోయారా! అని మనం ఆశ్చర్యపోనవసరం లేదు. దిగులూ పడనక్కర లేదు. ప్రపంచ సాహిత్యాన్ని కాకపోయినా, కనీసం ముక్తవరం రచనలు, అనువాదాలూ కూడా చదువుకోలేదే అని దిగులుపడాలి. ఆయన రాసిన మొత్తం శ్రీశీ పుస్తకాలూ అందుబాటులో వున్నాయి. హెచ్.బి.టి., పీకాక్, ప్రజాశక్తి, విశాలాంధ్ర, నవతెలంగాణ, నవచేతన, మైత్రి, విరసం, నవోదయ... అందరూ పార్థసారథి పుస్తకాలు పబ్లిష్ చేశారు. అమెరికా అవతరణ కోసం మూలవాసులైన రెడ్ ఇండియన్లను క్రూరంగా హతమార్చిన మహామానవ విషాదాన్ని డీ బ్రౌన్ 'బరీ మై హార్ట్ ఎట్ వూండెడ్ నీ' అని రక్తాక్షరాలతో రాస్తే, 'నరహంతలు ధరాధిపతులై' అని ముక్తవరం అనువదించారు. ప్రసిద్ధి చెందిన జాక్ లండన్ 'ఐరన్ హీల్'ని 'ఉక్కు పాదం' అని తర్జుమా చేశారు. జాక్ లండన్‌దే 'వైట్ ఫాంగ్', టాల్‌స్టాయ్ 'హాజీ మురాద్', ఇసబెల్లా అలెండీ 'డాటర్ ఆఫ్ ఫార్చ్యూన్', రిచర్డ్ బాక్ 'సీగల్', చెహోవ్, గోగోల్ కథల్ని సరళ సుందరమైన తెలుగు వాక్యంతో మనకి అందించారు. అనేమంది నోబెల్ బహుమతి గ్రహీతల కథలతో, వాళ్ళ పరిచయాలతో ఆయన రాసిన 'నోబెల్ తారలు' అమూల్యమైన కాంట్రిబ్యూషన్‌గా నిలిచిపోతుంది. మూడు భాగాల 'నవలా లోకం'లో ప్రపంచ ప్రసిద్ధ నవలల్ని పరిచయం చేశారు. షేక్స్పియర్ కథలు, విశ్వకథా శతకం, 'పగిలిన అద్దం' లాంటివి చదివితే, ఒక జ్ఞాన సముద్రాన్ని యీదినట్టే! ఒక నిజాన్ని కొంచెం మొరటుగా చెప్పుకోవాలంటే, గుడిపాటి వెంకట చలం కార్ల్ మార్క్స్‌కి పుట్టిన అక్రమ సంతానంలో అగ్రజుడు ముక్తవరం పార్థసారథి. వామపక్ష భావజాలంతో ప్రభావితుడైన ఈ మంచి రచయిత కారల్ మార్క్స్ రచనల్ని లోతుగా అధ్యయనం చేశాడు. విషాదభరితమైన మార్క్స్ వ్యక్తిగత జీవితం, సౌందర్యరాశి అయిన భార్య జెన్నీ వాన్ వెస్ట్‌ఫాలెన్‌తో కష్టాల కొలిమిలో కలిసి నడిచిన ఇంతవరకూ పాఠకులకు తెలియని కుటుంబ జీవితాన్ని 'హాశీజవ ఖఅం ఝఋజూఞ్ఝశ్రీ' పేరుతో మేరీ గాబ్రియెల్ రాశారు. దానిని 'ప్రేమ పెట్టుబడి: కార్ల్, జెన్నీ మార్క్స్ విప్లవం చిగురించిన వేళ' అని శ్రమకోర్చి ముక్తవరం అనువదించారు. ఆ ఎనిట పేజీల పుస్తకాన్ని ప్రజాశక్తి బుక్ హౌస్ ప్త్రటస్త్రశ్రీలో ప్రచురించింది. "పిల్లలూ... కమ్యూనిజాన్ని తెలుసుకుందామా.." బిని అడమ్ జాక్ జర్మన్ పుస్తకాన్ని సంక్షిప్తంగా పార్థసారథి మనకందించారు. "లోపల గడ్డకట్టిన సముద్రాన్ని పగలగొట్టే గొడ్డలి కావాలి పుస్తకం" అన్న కాఫ్కా మాటల్ని ఇష్టంగా గుర్తు చేస్తారు ముక్తవరం. కాఫ్కా లోకం ఎవరికీ అంతుబట్టదు అంటారాయన. పాబ్లో నెరుడా కవిత్వం వినడానికి లక్షమంది వచ్చేవారనీ, రాచరిక వ్యవస్థ కూలిపోనందుకు బాల్జాక్ గుండెలవిసేలా విలపించాడనీ చెబుతాడు. జీవితాంతమూ చదివీ, రాసీ సాహిత్య తపస్సిద్ధి పొందిన ఈ జ్ఞాని, తెలంగాణ నల్గొండ జిల్లా భువనగిరిలో అప్త్రఏళ్ళ క్రితం పుట్టారు. చదువులేని సమాజాన్ని చూసి కలత చెందారు. అవార్డులూ, సన్మానాలని ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. "రైటింగ్ అనేది పార్ట్ ఆఫ్ యువర్ కేరెక్టర్ కావాలి" అన్నాడు. ఎలా అయినా సెర్వాంటిస్ డాన్ కిహోటేని తెలుగులోకి తేవాలని తపించాడు. ఆ కోరిక తీరకుండానే, చిట్టచివరి కల నెరవేరకుండానే మనల్ని విడిచి వెళ్ళిపోయాడు. దేహాన్ని మెడికల్ కాలేజికి, జీవితాన్ని ఉత్తమ సాహిత్యానికీ డొనేట్ చేసిన ధన్యుడు ముక్తవరం పార్థసారథి.



## ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

### కలెక్టర్ చిత్రా మిశ్రా.

వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షలో ప్రజలకు మెరుగైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా వైద్యాధికారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఉందని, గ్రామీణ స్థాయిలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సోమవారం రాత్రి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యక్రమాల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.

గ్రామాల్లో ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని, ప్రతి గ్రామానికి ఆరోగ్య సేవలు సమర్థంగా చేరేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్యశాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రత్యేకంగా తల్లిశిశు ఆరోగ్యం, టీకా కార్యక్రమాలు, వ్యాధుల నియంత్రణ. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరుపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా అన్ని ఆరోగ్య కేంద్రాల్లో సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు.

ప్రభుత్వ వైద్యం పై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, వీవో ఎన్‌సీడీ ఉమశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు రాజగోపాల్, చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధం వివాదం.. ప్రభుత్వ టీచర్ మృతి ఘటనపై దర్యాప్తు



ములుగు జిల్లా బ్యూరో, మార్చి 9 ( నందిపత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కవిత అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన కవిత అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఆరోపణల మేరకు, కవిత భర్త నాగేశ్వరరావుకు తన వదినతో వివాహేతర సంబంధం ఉన్న విషయం బయటపడడంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ వివాదం నేపథ్యంలో నాగేశ్వరరావే కవితను హత్య చేశాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ కొత్తగూడెం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, మృతి కారణాలు తదితర అంశాలపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

## లంచం తీసుకుంటూ ఇద్దరు ఎస్ఐలు ఏసీబీకి చిక్కారు.



తెలంగాణ స్టేట్ బ్యూరో / రామన్న/ మార్చి 9 (నంది పత్రిక) హైదరాబాద్‌లో లంచం తీసుకుంటూ ఇద్దరు సబ్‌ఇన్‌స్పెక్టర్లు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐలు బాబునాయక్, ప్రమోద్ ఒక కేసులో నిందితుడికి 41 నోటీసులు ఇవ్వాల్సిన విషయమై ఫిర్యాదుదారుడి వద్ద నుంచి రూ. 1 లక్ష లంచం డిమాండ్ చేశారు. దీనిపై బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా, వారి సూచనల మేరకు ఫిర్యాదుదారు లంచం అందజేస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి ఇద్దరు ఎస్ఐలను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

## మధ్యాహ్న భోజనం నాన్యతగా ఉండాలి

**ప్రభుత్వమే సరుకులు మొత్తం సరఫరా చేయాలి,,**

**అల్పాహారం పది నెలల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి,,**

**మధ్యాహ్న భోజన పథకాన్ని హరేరామ, హరేక్రష్ణ ఫౌండేషన్ కు అప్పచెప్పాలనే విధానాన్నివిరమించుకోవాలి,**

**ఏఐటియుసి ములుగు జిల్లా కమిటీ**



ములుగు జిల్లా బ్యూరో, మార్చి 9 ( నంది పత్రిక ) సోమవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి గ్రీవెన్స్ లో వినతిపత్రం అందచేయడం జరిగినది ఈ కర్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ,మాట్లాడుతూ మధ్యహ్న భోజనాలను ప్రతీరోజు పరిశీలించాలని కలెక్టర్ల సధస్సులో సూచించిన ముఖ్యమంత్రి , మార్కెట్ ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు కూడా పెంచితే భాగుండేది అన్నారు, మార్కెట్ ధరలకు, ప్రభుత్వం ఇస్తున్న మెనూ చార్జీలు పొంతనే లేనందున నాన్యతతో ఎలా చేస్తారు అన్నారు మార్కెట్ లో గ్రుడ్డు ధర రూ,, 8/- లబిస్తుంటే, ప్రభుత్వం మాత్రం రూ,, 6/- చెల్లిస్తుంది, రెండు రూపాయల నష్టం తో వారానికి మూడు గ్రుడ్లు ఎలా వడ్డించాలో అధికారులే చెప్పాలని అన్నారు, కనుక ప్రభుత్వం పూర్తిగా సరుకులు సప్లై చేయాలని, ఎన్నికల హామీ అయిన రూ,, 10000/-ల వేతనాలు చెల్లించాలని, అలాగే అకారణంగా కార్మికులను తొలగించ కుండా జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేసారు, సమస్యలు పరిష్కారం కాని పక్షంలో అసెంబ్లీ సమావేశాల సంధర్బంగా చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, కుడుముల సమ్మక్కమద్దిబోయిన భారతి, భాగ్య, సామ సమ్మక్కరాధ, మహేశ్వరీ, సమ్మక్క, కమల, బుల్లి, పుష్ప, మణెమ్మ, కవిత, నాగరాణి,అనసూర్య, పెంటమ్మ, సరోజన, తదితరులు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com